# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 25-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 108 పేజీలు:6 వెల: రూ.1/-

## విదేశాల నుండి వచ్చేవాళ్లకు ఆర్టీపీసీఆర్ పరీక్ష తప్పనిసరి..

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:కరోనా అలజడి మళ్లీ మొదలైంది. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. చైనా, జపాన్, దక్షిణ కొరియా, హాంగ్ కాంగ్, థాయిలాండ్ దేశాల నుంచి వస్తున్న ప్రయాణికులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ దేశాలకు చెందిన ప్రయాణికులు ఎవరైనా కోవిడ్ లక్షణాలతో ఉన్నా.. లేక పరీక్షలో పాజిటివ్‌గా తేలినా.. వాళ్లు క్వారెంటైన్‌లో ఉండాల్సి ఉంటుందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయ తెలిపారు.

గత కొన్ని రోజుల నుంచి చైనాలో కరోనా కేసులు మళ్లీ కలవరం రేపుతున్నాయి. భారీ స్థాయిలో పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం జాగ్రత్త చర్యలు చేపట్టింది. బీఎఫ్–7 వేరియంట్ కేసులు పలు దేశాల్లో నమోదు అవుతున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ముక్కు టీకాకు ఓకే చెప్పేసింది. భారత్ బయోటెక్ సంస్థ తయారు చేసిన బీబీవీ154 ఇంట్రానాసల్ టీకాను ఇవాళ్టి నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో వేయనున్నారు.

# టీచర్ల సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, డిసెంబర్ 24: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. కేంద్రం వివక్ష వల్లే టీచర్ల జీతాల చెల్లింపులో ఆలస్యం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రమోషన్లు, బదిలీల విషయంలో కేసీఆర్ పాజిటివ్‌గా ఉన్నారు. ఆ సమస్యలను కూడా పరిష్కారిస్తామన్నారు. విద్యాశాఖలోని ఖాళీలన్నింటిని త్వరలోనే భర్తీ చేస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

హైదరాబాద్ వనస్థలిపురంలో నిర్వహించిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) సమావేశంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ. ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా సమాజం కోసం, విద్యార్థుల కోసం పోరాటం చేసిన సంస్థ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం. ఈ సంఘం ఇంకా అద్భుతంగా ముందుకు వెళ్లాలి. ఉన్నత విద్యాబోధన కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.

### జీతాలు కావాలని ఆపుతామా..?

ఒకటో తేదీన జీతాలు వస్తుండే.. ఇప్పుడేమో పదో తారీఖుకు జీతాలు వస్తున్నాయని మీరు అనుకుంటున్నారని ఉపాధ్యాయులను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. జీతాల గురించి మీకు కూడా ఆందోళన ఉంది. డబ్బులు ఉండి మీకు ఇవ్వకుండ ఉంటామా? కావాలని ఆపుతామా? మొదటి ఆరేడు ఏండ్లు ఎప్పుడు కూడా జీతాలు ఆగలేదు. ఏడాది కాలం నుంచి ఈ సమస్య వస్తుంది. ఇది మీకు కూడా తెలిసి ఉంటే మంచిది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెడుతుంది. ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారు. అసెంబ్లీలో రెండున్నర లక్షల కోట్లకు బడ్జెట్ పాస్ అయింది. బడ్జెట్ పాసైన తర్వాత ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్లు ఎఫ్ఆర్బీఎం నిధులలో కోత పెట్టేసింది. బోరు బావుల వద్ద మీటర్లు పెట్టడం లేదని రూ. 12 వేల కోట్ల నిధులు రాష్ట్రానికి రాకుండా నిలిపివేశారు. 15వ ఆర్థిక సంఘం చెప్పిన రూ. 5 వేల కోట్లు కూడా ఇవ్వలేదు. మన రాష్ట్రానికి హక్కుగా, వాటాగా రావాల్సిన రూ. 40 వేల కోట్లను కేంద్రం నిలిపివేసింది. దీంతో కొంత ఇబ్బంది జరుగుతున్న మాట వాస్తవం. దేశంలో అతి ఎక్కువ వేతనాలు పొందుతున్న ఉద్యోగులు ఎవరంటే అది తెలంగాణ ఉపాధ్యాయులే. వీలైనంత త్వరగా జీతాల సమస్యను పరిష్కరిస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### మార్కులు, ర్యాంకులే కాదు.. విలువలు కూడా ముఖ్యం..

గురువు లేనిదే విద్య లేదు. విద్య లేనిదే జ్ఞానం లేదు. జ్ఞానం లేకపోతే ఈ లోకంలో మనుగడ ఉండనే ఉండదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దృష్టి సారించారు. ప్రతి మనిషి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురుకు క్రియాశీలక పాత్ర పోషిస్తారు. మార్కులు, ర్యాంకులే కాకుండా.. ఉన్నత విలువలు నేర్పించేలా విద్యా బోధన కొనసాగాల్సిన అవసరం ఉంది. మంచి విద్యతో పాటు విలువలు, బాధ్యత కలిగిన విద్యార్థులను సమాజానికి అందించాలి. మార్కులు, ర్యాంకులు కూడా ముఖ్యమే. అయినప్పటికీ విలువలతో కూడిన భావి భారత పౌరులను సమాజానికి అందించడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. దీని కోసం మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉంది అని మంత్రి పేర్కొన్నారు.

### కేంద్రం రద్దు చేసినా.. మనం కొనసాగించాం..

కేంద్రం మోడల్ స్కూల్స్‌ను రద్దు చేసింది. అయినా మనం కొనసాగించాం అని హరీశ్‌రావు తెలిపారు. అంగన్‌వాడీల బడ్జెట్‌ను తగ్గించింది. కానీ మనం అంగన్‌వాడీల ప్రమాణాలను పెంచి బలోపేతం చేసుకుంటున్నాం. గురుకుల పాఠశాలలను 1201కి పెంచుకున్నాం. గురుకులాల బడ్జెట్ రూ. 3250 కోట్లు కేటాయించాం. విద్యాశాఖకు రూ. 25 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రతి జిల్లాకు ఒక మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొచ్చాం. అటవీ శాఖలో కూడా యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. ఇది దేశంలోనే తొలి యూనివర్సిటీ. అక్కడ చదువుకున్న విద్యార్థులు జాతీయ స్థాయి ఉద్యోగాలను సంపాదిస్తున్నారు. గురుకులాల్లో పీజీ, లా, డిగ్రీ కాలేజీలను ప్రారంభించుకున్నాం. వ్యవసాయ, వెటర్నరీ శాఖల్లో కూడా కాలేజీల స్థాపన జరుగుతుంది. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం-ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. కేంద్రం నిధులు ఆపడం వల్లే టీచర్ల జీతాల చెల్లింపులో ఆలస్యం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రమోషన్లు, బదిలీల విషయంలో కేసీఆర్ పాజిటివ్‌గా ఉన్నారు. ఆ సమస్యలను కూడా పరిష్కారిస్తామన్నారు. విద్యాశాఖలోని ఖాళీలన్నింటిని త్వరలోనే భర్తీ చేస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. హైదరా బాద్ వనస్థలి పురంలో నిర్వహించిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) సమావేశంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ. ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా సమాజం కోసం, విద్యార్థుల కోసం పోరాటం చేసిన సంస్థ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం. ఈ సంఘం ఇంకా అద్భుతంగా ముందుకు వెళ్లాలి. ఉన్నత విద్యాబోధన కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఒకటో తేదీన జీతాలు వస్తుండే.. ఇప్పుడేమో పదో తారీఖుకు జీతాలు వస్తున్నాయని మీరు అనుకుంటున్నారని ఉపాధ్యాయులను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. జీతాల గురించి మీకు కూడా ఆందోళన ఉంది. డబ్బులు ఉండి మీకు ఇవ్వకుండ ఉంటామా? కావాలని ఆపుతామా? మొదటి ఆరేడు ఏండ్లు ఎప్పుడు కూడా జీతాలు ఆగలేదు. ఏడాది కాలం నుంచి ఈ సమస్య వస్తుంది. ఇది మీకు కూడా తెలిసి ఉంటే మంచిది.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన సెస్ ఎన్నికల పోలింగ్

### – జిల్లా వ్యాప్తంగా 84 శాతం పోలింగ్ నమోదు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24:: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్(సహకార విద్యుత్ సరఫరా సంస్థ) 15 డైరెక్టర్ స్థానాలకు జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతవాతావరణం లో పారదర్శంగా ముగిసింది.

15 డైరెక్టర్ స్థానాలకు మొత్తం 75 మంది అభ్యర్థులు బరిలో నిలవగా పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. సాయంత్రం ఐదు గంటల లోపు వచ్చిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 202 పోలింగ్ కేంద్రాల లో 252 పోలింగ్ బూత్ లను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు .

పోలింగ్ బూతుల సంఖ్య అధికంగా ఏర్పాటు చేయడంతో క్యూ లైన్లో ఎక్కువసేపు వేసి చూడనవసరం లేకుండా ఓటర్లు సులువుగా, వేగంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు.వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పోలింగ్ తీరును రాష్ట్ర కోఆపరేటివ్ ఎన్నికల అథారిటీ సుమిత్ర, సెస్ ఎన్నికల అధికారి మమత పరిశీలించారు. బూత్‌లోని సిబ్బందితో మాట్లాడి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. సిరిసిల్ల శివనగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు.

### పోలింగ్ జరుగుతున్న తీరును× ×ఎప్పటికప్పుడు మానిటర్ చేసిన జిల్లా కలెక్టర్

పోలింగ్ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మానిటర్ చేశారు.





క్షేత్ర పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరిగేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సిరిసిల్ల పట్టణం జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నీ బూత్ 5 ,6,7, 14 పోలింగ్ బూత్ లు, కుసుమ రామయ్య బాలుర జెడ్ పి హెచ్ ఎస్లో బూత్ నెంబర్ 3, 4,5 పోలింగ్ కేంద్రాల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వయంగా సందర్శించి

పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.

పోలింగ్ సజావుగా జరిగేందుకు పోలింగ్ పర్సన్ లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూస్వేచ్ఛా యుతవాతావరణంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును తప్పకవినియోగించుకోవాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా 252 పోలింగ్ బూత్ లలో సెస్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ జరుగుతుందనీ చెప్పారు.పోలింగ్ పూర్తయిన అనంతరం సహకార ఎన్నికల అధికారులతో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో సమావేశమయ్యారు. నిబంధనల మేరకు

కౌంటింగ్ సజావుగా జరిగేలా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.కాగా డిసెంబర్ 26న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు. డిసెంబర్ 27న ఆఫీస్ బేరర్ల ఎన్నిక జరుగుతుందని ఎలెక్షన్? ఆఫీసర్ బి మమత వెల్లడించారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ గ్రామమ్మున, పట్నమ్మున
సీమాంతర ప్రాంతమందు శ్రేష్ఠుండనుచున్
వేమారులు పొగడంబడి
నామనమున నిలచినాడు "నౌషాద్ అలీ" !!

(డిసెంబర్ 25 సంగీత దర్శకుడు నౌషాద్ జయంతి..)

–రాధశ్రీ

సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## ముగిసిన కైకాల సత్యనారాయణ అంత్యక్రియలు

హైదరాబాద్, డిసెంబర్ 24:సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ అంత్యక్రియలు జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానంలో ముగిశాయి. గొప్ప నటుడిని కడసారి చూసేందుకు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఉదయం 11 గంటలకు ప్రభుత్వ లాంఛనాలతో కైకాల సత్యనారాయణ అంత్యక్రియలు జరిగాయి. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు అక్కడికి చేరుకుని పార్థీవ దేహానికి నివాళులు అర్పిస్తున్నారు. కైకాల పెద్ద కొడుకు రామారావు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## త్వరలోనే హైదరాబాద్‌కు డబుల్ డెక్కర్ బస్సులు : ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 24: త్వరలోనే హైదరాబాద్ నగరానికి డబుల్ డెక్కర్ బస్సులు రానున్నాయని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై శనివారం ఆర్టీసీకి చెందిన 50 కొత్త సూపర్ లగ్జరీ బస్సులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో కలిసి ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ ఆర్టీసీ చరిత్రలో పెద్ద ఎత్తున బస్సులు కొనుగోలు చేశామన్నారు.

త్వరలోనే ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి తెస్తామన్నారు. సమిష్టి కృషితో ఆర్టీసీ అద్భుతంగా ముందుకెళ్తోందన్నారు. ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి మాట్లాఉడూత సీఎం సహకారంతో రాష్ట్రంలో భారీగా బస్సులను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఏటా బడ్జెట్‌లో రూ. 500కోట్లు సీఎం కేసీఆర్ కేటాయిస్తున్నారని, ఇందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది కృషి వల్లే ప్రతి నెలా నష్టాలు తగ్గుతున్నాయన్నారు. డీజిల్ ధరలు పెరిగిన ఆర్టీసీ చార్జీలు పెంచలేదని, సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు ఇచ్చినట్లు వివరించారు.

## తమిళనాడులో రోడ్డు ప్రమాదం.. 8 మంది అయ్యప్ప భక్తులు మృతి

చెన్నై, డిసెంబర్ 24: తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో శబరిమల భక్తులు మరణించారు. తేని జిల్లాలో సుమారు 50 ఫీట్ల లోతులో భక్తులు ప్రయాణిస్తున్న కారు పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది అయ్యప్ప భక్తులు ప్రాణాలు కోల్పోయారు. కుములి ఘాట్ సెక్షన్‌లో శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. శబరిమల ఆలయంలో దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేస్తున్న భక్తులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులతో పాటు మరో ఏడేళ్ల బాలుడు ప్రాణాలతో బయటపడ్డారు. ఆ ముగ్గుర్ని తేజి జిల్లా ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు.

## షాహి ఈద్గా మసీదుపై సర్వే చేపట్టాలి –ఆదేశించిన యూపీలోని మథుర కోర్టు

మథుర డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: షాహి ఈద్గా మసీదుపై సర్వే చేపట్టాలని యూపీలోని మథుర కోర్టు ఆదేశించింది. ఆ మసీదును శ్రీకృష్ణుడి జన్మస్థలంపై నిర్మించినట్లు పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జనవరి రెండో తేదీన ఆర్కియాలజీ శాఖ ఆధ్వర్యంలో ఆ సర్వే చేపట్టాలని కోర్టు తెలిపింది. జనవరి 20వ తేదీ తర్వాత రిపోర్ట్‌ను అందజేయనున్నారు. హిందూ సేనకు చెందిన విష్ణు గుప్త ఈ కేసులో పిటిషన్ దాఖలు చేశారు. వారణాసిలో జ్ఞానవాపి మసీదు కేసు తరహాలోనే..

ఈ కేసులోనూ సర్వే చేపట్టనున్నారు.కట్రా కేశవ్ దేవ్ ఆలయంలో ఉన్న 17వ శతాబ్దం నాటి షాహి ఈద్గా మజీదును తొలగించాలని హిందూ సేన డిమాండ్ చేస్తోంది. కృష్ణ భగవానుడు పుట్టిన ప్రదేశంలో ఆ మసీదును నిర్మించినట్లు హిందూ సేన ఆరోపిస్తోంది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాల మేరకు ఆ మసీదును నిర్మించినట్లు తెలిపారు. కట్రా దేవ్ ఆలయం సుమారు 13.37 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఆ ఆలయ పరిసరాల్లో దీన్ని నిర్మించారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 24: న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, సమస్యలుంటే పరిష్కారానికి సహకారం అందిస్తామని న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అరణ్య భవన్‌లో శనివారం న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, ఇతర కౌన్సిల్ సభ్యులు కలిసి, న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధికి ప్రతి ఏడాది రూ. 10కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ మంజూరు చేయాలని, దీంతో ఫండ్‌లోని సభ్యులకు, మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రికి వివరించారు.

అలాగే మరణించిన న్యాయవాది నామినీకి న్యాయవాదుల సంక్షేమం నిధి ద్వారా రూ. 4లక్షలు చెల్లిస్తున్నామని, ప్రభుత్వం తరపున అదనంగా మరో రూ. 4లక్షలు చెల్లించాలని, అంతేకాకుండా వెల్ఫేర్ ఫండ్ స్టాంప్‌లను ప్రభుత్వ న్యాయవాదులు (లా ఆఫీసర్స్) అతికించడం లేనందున న్యాయవాదుల సంక్షేమ నిధికి సంవత్సరానికి రూ. 10 కోట్లు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు మూడు సంవత్సరాల కాల పరిమితికి ప్రతి నెల రూ. 5వేల ఉపకార వేతనం చెల్లించేలా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఈ అంశాలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీనిచ్చారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా తొలిసారిగా న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించిందని, నిధుల నిర్వహణ బ్యాధతను అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్‌కు అప్పగించిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ట్రస్ట్ ద్వారా వేలాది మంది న్యాయవాదులకు ఇన్సూరెన్స్ పాలసీలు అందిస్తున్నామని, కరోనా సమయంలో 15వేల మందికి పైగా అడ్వకేట్లు, క్లర్కులకు రూ. 25కోట్లును సహాయంగా అందించామని తెలిపారు. మంత్రి కలిసి వారిలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు గండ్ర మోహన్ రావు, రాజేందర్ రెడ్డి, అనంతసేన్ రెడ్డి, కొండారెడ్డి, జితేందర్ రెడ్డి, ఫణీంద్ర భార్గవ్, ముఖీద్, మధుసుదన్ రావు, జనార్ధన్ రామారావు, పాలకుర్తి కిరణ్, భుజంగరావు, న్యాయశాఖ అదనపు కార్యదర్శి మన్నన్ పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం..



హైదరాబాద్, డిసెంబర్ 24:హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రత్యేక బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే టెన్షన్ వాతావరణం ఏర్పడింది. కౌన్సిల్ సమావేశంలో గందరగోళం నెలకొంది. బీజేపీ కార్పొరేటర్లు మేయర్ విజయలక్ష్మి పోడియాన్ని చుట్టుముట్టిన సమావేశాన్ని అడ్డుకున్నారు. మేయర్ కు వ్యతిరేకంగా బీజేపీ కార్పొరేటర్లు నినాదాలు చేశారు. అనంతరం నగరంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కాంట్రాక్ట్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గందరగోళం మధ్యనే వార్షిక బడ్జెట్ ను మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆమోదించారు. రూ. 6,224 కోట్ల బడ్జెట్ ను మేయర్ ఆమోదించారు. అయితే ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదించడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్లకార్డులు పట్టుకుని నిరసనకు దిగిన సభ్యులను బయటకు పంపాలని మేయర్ మార్షల్స్ కు ఆదేశాలు జారీ చేశారు.

## నూతనంగా ప్రారంభించిన ఎస్ఆర్ స్వీట్స్ బేకరీస్ ఫ్యామిలీ రెస్టారెంట్

ఖమ్మం, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల మమతా రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఆర్ స్వీట్స్ బేకరీస్ మరియు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రొప్రైటర్ మల్లేష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కురాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, స్థానిక కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు, కార్పొరేటర్ కూరాకుల వలరాజు, ఆర్జేసీ కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ప్రొప్రైటర్ మల్లేష్ కుటుంబ సభ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# అజాతశత్రువు అటల్ బిహార్ వాజ్‌పాయ్

**(25 డిసెంబర్ అటన్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినాన్ని 'జాతీయ సుపరిపాలన దినం'గా పాటిస్తున్న సందర్భంగా)**

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినం సందర్భంగా 25 డిసెంబర్ రోజున దేశవ్యాప్తంగా 'జాతీయ సుపరిపాలన దినం' ఘనంగా నిర్వహించుట 2014 నుంచి ఆనవాయితీగా మారింది. దేశ ప్రజలకు పారదర్శక, జవాబుదారీ పాలనను రుచి చూపిన మహానుభావుడు 'భారత రత్న' అటల్ బిహారీ వాజ్‌పాయ్ జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 'జాతీయ సుపరిపాలన దినం (సుశాసన్ దివస్)' ప్రవేశ పెట్టింది. దేశవ్యాప్తంగా డిసెంబర్ 20–26 తేదీల్లో 'జాతీయ సుపరిపాలన వారోత్సవాలు' కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తూ, 'గ్రామాభివృద్ధి దిశగా సుపరిపాలన (ప్రశాసన్ గావ్ కీ ఓర్)' నినాదంతో నిర్వహిస్తున్నారు. పారదర్శకత, జవాబుదారీతనం పునాదుల మీద ప్రభుత్వ పాలన ఆధారపడినపుడు మాత్రమే అన్ని వర్గాల ప్రజలకు న్యాయ పాలన ఫలాలు అందుతాయని వాజ్‌పాయ్ నమ్మేవారు.

**పౌర కేంద్రిత సుపరిపాలన:**

జాతీయ సుపరిపాలన వారోత్సవాల్లో గ్రామీణ సమాజ కృషికి పెద్ద పీట వేయడం, పేదరిక నిర్మూలన దిశగా అడుగులు పడడం, అసమానతలను తగ్గించడం జరుగుతుంది. గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సుసాధ్యం అవుతుందనే బహిరంగ రహస్యాన్ని మరువకుండా, పౌర కేంద్రిత (సిటిజన్–ఫస్ట్) సుపరిపాలన నిజం కావడానికి ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. సుపరిపాలనలో భాగంగా నవజాత శిశువులకు ఆసుపత్రుల్లోనే ఆదార్ నమోదు, దేశవ్యాప్తంగా విస్తరించబడిన 6,000లకు పైగా రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలు అందించడం, కాలుష్య నివారణ చర్యలను చేపట్టడం లాంటి అంశాలు చేబడుతున్నారు. 75–ఏండ్ల స్వేచ్ఛా భారతంలో స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా అనేక సుపరిపాలన సంస్కరణలు వస్తున్నాయి. సుపరిపాలన వారోత్సవాల్లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం, మెరుగైన సేవల విస్తరణ లాంటివి నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ స్థాయి నుంచి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామపంచాయితీ స్థాయి వరకు సుపరిపాలన దిశగా పలు కార్యక్రమాలు కార్యరూపం దాల్చుతున్నాయి.

**అటల్ బిహారీ అద్వితీయ అయస్కాంత వ్యక్తిత్వం:**

25 డిసెంబర్ 1924న కృష్ణ దేవి–కృష్ణ బిహారీ వాజ్‌పాయ్ దంపతులకు మధ్యప్రదేశ్, గ్వాలియర్‌లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పాయ్ పాఠశాల విద్య సరస్వతీ శిశు మందర్–గ్వాలియర్, ఉన్నత పాఠశాల–బర్నగర్, మహారాణి లక్ష్మీభాయ్ కళాశాల–గ్వాలియర్‌లో బిఎ, డిఏవి కాలేజ్–కాన్పూర్‌లో యంఏ (పొలిటికల్ సైన్స్) పూర్తి చేశారు. 1942లో తన 16వ ఏట ఆర్‌యస్‌యస్‌లో చురుకైన వ్యక్తిగా పేరు తెచ్చుకొని, క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో 24 రోజులు జైలు పాలైనారు. గ్వాలియర్ ఆర్య సమాజ ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా 1944లో కార్యదర్శిగా, 1939లో ఆర్‌యస్‌యస్ స్వయం సేవక్‌గా సేవలు అందించారు. బాబాసాహెబ్ ఆమ్టే ప్రేరణతో 1940–44 మధ్య ఆఫీసర్స్ ట్రేనింగ్ క్యాంప్ హాజరై, 1947లో ఆర్‌యస్‌యస్ 'ప్రచారక్'గా బాధ్యతలు చేపట్టారు. దేశ విభజన దాడులతో న్యాయ డిగ్రీ పూర్తి చేయలేక పోయిన అటల్ బిహారీ యూపీలో ఆర్‌యస్‌యస్ 'విస్తారక్'గా సేవలు అందించారు. దీనదయాల్ ఉపాధ్యాయ నడుపుతున్న పత్రికలు రాష్ట్రధర్మ, పంచజన్య, స్వదేశీ, వీర్ అర్జున్ లాంటి పత్రికల్లో పని చేశారు.

**స్వయం సేవకుడి నుంచి ప్రధాని దాకా:**

ఆర్‌యస్‌యస్ సంస్థతో పాటు దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రేరణతో భారతీయ జన సంఘ్ పార్టీలో చేరి, శ్యాం ప్రసాద్ ముఖర్జీ అనుచరుడిగా 1957లో జరిగిన సాధారణ ఎన్నికల్లో యంపీగా బల్రామ్‌పూర్‌లో గెలుపొందారు. పార్లమెంట్‌లో తన వాగ్ధాటితో నెహ్రూ దృష్టిని ఆకర్షించారు. దీనదయాల్ ఉపాధ్యాయ మరణం తరువాత 1968లో జన సంఘ్ బాధ్యతలు చేపట్టారు. 1975–95 మధ్య జనతా, బీజేపి పార్టీల్లో కీలక పాత్రను నిర్వహించారు. 1962–67లో యూపీ, 1986–91లో యంపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైనారు. 1957–62, 1967–71, 1971–77, 1977–84, 1991–2009 వివిధ ఎన్నికల్లో లోకసభకు ఎన్నికైనారు. 1977–79లో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారు. 16 మే 1996 నుంచి 01 జూన్ 1996 వరకు తొలి దఫా, 1998 నుంచి 2004 వరకు రెండవ సారి దేశ ప్రధాన మంత్రిగా చెరగని ముద్రలు వేశారు. 1998లో పోక్రాన్ అణు పరీక్షలను నిర్వహించిన ప్రధాని అటల్ బిహారీ ధైర్యంతో దేశ శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేయగలిగారు. 2009 నుంచి మాట కోల్పోయిన వాజ్‌పాయ్ అనారోగ్యంతో 16 ఆగష్టు 2018న తుది శ్వాస విడిచి, ఢిల్లీలోని 'రాష్ట్రీయ స్మృతి స్థల్'లో శాశ్వతంగా నిద్రలోకి జారిపోయారు.

**జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు:**

అటల్ బిహార్ వాజ్‌పాయ్ బ్రహ్మచారిగా తన జీవితాన్ని దేశానికి అర్పించిన వాజ్‌పాయ్ నిస్వార్థ సేవలను గుర్తించిన ప్రభుత్వాలు 2015లో 'భారత రత్న', 1992లో 'పద్మ విభూషన్', 2016లో 'బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ హానర్', 1999లో మెరాకో 'ఆర్డర్ ఆఫ్ విస్సమ్ అలైట్' పురస్కారాలు అందజేశాయి. 2018లో ఓట్‌లుక్ పత్రిక 'ది గ్రేటెస్ట్ ఇండియన్' అవార్డు, నయా రాయ్‌పూర్ పేరును 2018లో 'అటల్ నగర్'గా, 2018లో గంగోత్రి సమిపాన 4 పర్వత శిఖరాలకు అటల్ శిఖరాలుగా, కాన్పూర్ యూనివర్సిటీ డి. లిట్. గౌరవ పట్టా (1993), 'లోకమాన్య తిలక్' అవార్డు (1994), 'అత్యుత్తమ పార్లమెంటేరియన్' అవార్డు (1994), 'గోవింద వల్లబ్ పంత్' అవార్డు (1994), ప్రపంచంలోనే అతి పొడవైన రోహతక్ సొరంగానికి 'అటల్ బిహారీ టనెల్' పేరు పెట్టడం లాంటి పలు పురస్కారాలు, గౌరవాలు పొందారు. హిందీ భాష పట్ల అవ్యాజమైన ప్రేమ కలిగిన వాజ్‌పాయ్ 1961 నుంచి 2012 వరకు అనేక పుస్తక రచనలు (11), కవిత్వ సంపుటులు(7) వెలువరించారు.

**సుపరిపాలనకు పర్యాయపదం:**

భారతీయ పంచకట్టుతో నిత్య చిరు దరహాసాలను కురిపిస్తూ, నీతి నిజాయితీలకు నిలువెత్తు రూపంగా, సుపరిపాలనకు పర్యాయపదంగా నిలిచారు. అత్యంత ఆకర్షణగల వక్తగా, దేశ భక్తుడిగా, ప్రజాకర్షణ కలిగిన ఆదర్శ నాయకుడిగా, పరిపాలనాదక్షుడిగా, మహోన్నత రాజనీతిజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, ప్రజల మనిషిగా, బడుగుల బంధువుగా, అంకిత భావం కలిగిన స్వయం సేవకుడిగా, అజాతశత్రువుగా, అందరి వాడిగా మన్ననలు పొందారు. సాహితీ వేత్తగా, ప్రశాంత వదనుడిగా, ప్రతిపక్షాలే ప్రస్తుతించగల విలక్షణ వ్యక్తిత్వం తోడైన అటల్ బిహారీ వాజ్‌పాయ్ జీవితం నేటి రాజకీయ నాయకులకు దారి దీపం కావాలి. భారత దేశ సాంఘీక, రాజకీయ, సాహిత్య చరిత్రలో అటల్ బిహారీ వాజ్‌పాయ్ శకం వేసిన చెరగని ముద్ర మనందరికీ ఆదర్శంగా నిలవాలి. వాజ్‌పాయ్ ఆశించిన 'వసుదైక కుటుంబకం' కలలు సాకారం కావాలని కోరుకుందాం. మన జన్మస్థలం మన జీవన గతిని నిర్ణయించలేదని, మనం చేసే కృషి మాత్రమే మన ఉన్నతికి దోహదపడుతుందని నమ్మిన అటల్ బిహారీ వాజ్‌పాయ్ తను చేపట్టిన పని మీద మాత్రమే దృష్టి కేంద్రీకరించి, తన పొరపాట్ల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ, ఇరుగు పొరుగు అనవసర విమర్శలను పెడచెవిన పెట్టే వారు.

శాంతియుత సహజీవనాన్ని కాంక్షిస్తూ, విజయం వరించే దాకా పట్టు వీడక పోరాడే సుగుణంతో అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగగలిగారు.

ఒక అతి సాధారణ ఉపాధ్యాయుడి కుమారుడిగా జీవితాన్ని ప్రారంభించిన వాజ్‌పాయ్, అంచెలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధాని పదవి చేపట్టే అత్యున్నత స్థాయి వరకు ఎదగడం అసాధారణం, అభినందనీయం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## ప్రేమోన్మాది ఘాతుకం- తల్లీ,కూతుళ్లపై సుత్తితో దాడి..

అమరావతి: డిసెంబర్ 24:తూర్పుగోదావరి జిల్లాలో ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డారు. తల్లీ,కూతుళ్లపై సుత్తితో దాడి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కడియం మండలం కడియపులంకలో అర్ధరాత్రి ఇంటికి వెళ్లి సుత్తితో తల్లి, ఇద్దరు కూతుర్లపై ప్రేమోన్మాది దాడి చేశాడు. దీంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే తల్లి కూతుళ్లను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన యువకుడు పొట్టిలంక గ్రామానికి చెందినట్లు గుర్తించారు. దాడి అనంతరం యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇతడిని కూడా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీలు ఘటనపై వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం..

అమరావతి: డిసెంబర్ 24:ఏపీలో గంజాయిపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. గంజాయి నిర్మూలన కోసం ఎస్ఈబీతో కలిసి ఆపరేషన్ పరివర్తన్‌ను ఏపీ పోలీసులు చేపట్టారు. ఇప్పటివరకు 1.93 లక్షల కిలోల గంజాయిని పట్టుకున్నారు. పట్టుబడిన గంజాయిని పోలీసులు దగ్ధం చేశారు. గంజాయి స్మగ్లింగ్ చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరించింది.




## ప్రతిష్టాత్మక హరిత భవన పురస్కారం గెలుచుకున్న ఉడాయ్ ప్రధాన కార్యాలయ భవనం



న్యూఢిల్లీ, డిసెంబర్ 23:జాతీయ స్థాయి అత్యున్నత హరిత భవన పురస్కారమైన 'గృహ ఎగ్జెంప్లరీ పెర్ఫార్మెన్స్ అవార్డ్ 2022'ను న్యూఢిల్లీలోని 'యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా' (ఉడాయ్) ప్రధాన కార్యాలయం గెలుచుకుంది.

భారతదేశంలోని పర్యావరణ అనుకూల భవనాలకు జాతీయ స్థాయి రేటింగ్ ఇచ్చే వ్యవస్థ 'గృహ' (గ్రీన్ రేటింగ్ ఫర్ ఇంటిగ్రేటెడ్ హాబిటాట్ అసెస్‌మెంట్). దేశవ్యాప్తంగా ఇప్పటికే అత్యధిక రేటింగ్ పొందిన భవనాల విభాగంలో ఉడాయ్ భవనాన్ని విజేతగా ప్రకటించారు.

కర్బన ఉద్గారాలను తగ్గించడానికి పునర్వినియోగం పద్ధతులను ఉడాయ్ పాటిస్తోంది, ప్రోత్సహిస్తోంది. తన విద్యుత్ అవసరాల్లో కొంత భాగాన్ని తీర్చుకోవడానికి సౌరశక్తిని ఉపయోగిస్తోంది. ఒకసారి వినియోగించిన నీటిని శుద్ధి చేసి పునర్వినియోగించుకుంటోంది. వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులకు కట్టుబడి ఉంది.

సగటున, ఉడాయ్ రోజువారీ వాడుకుంటున్న నీటిలో 25% నుంచి 30% వాటా పునర్వినియోగ జలానిది. అదేవిధంగా, ఉడాయ్ ప్రధాన కార్యాలయ భవనం సంవత్సరానికి సగటున 3590 కి.లీ. భూగర్భ జలాలను రీఛార్జ్ చేస్తోంది.

ఈ పురస్కారం కోసం, దేశవ్యాప్తంగా ఉన్న గృహ రేటింగ్ భవనాల నుంచి 2022 అక్టోబర్ నెలలో నామినేషన్లను ఆహ్వానించారు. దీనిలో, 34 ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని 100 పాయింట్ల రేటింగ్ ఇస్తారు. ఉడాయ్ ప్రధాన కార్యాలయ భవనం ఈ పోటీలో పాల్గొంది.

2021లో ఉడాయ్ ప్రధాన కార్యాలయ భవనం రెండో ర్యాంకులో నిలిచింది. నిరంతర ప్రయత్నం ద్వారా ఈసారి విజేతగా ఆవిర్భవించింది. ఉడాయ్ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యావరణ స్పృహకు, భారతదేశ సున్నా కర్బన ఉద్గార లక్ష్యానికి ఎలా తమవంతు కృషి చేస్తున్నారు అన్నదానికి ఈ పురస్కారం ఒక స్పష్టమైన గుర్తింపు. ఉడాయ్ ప్రధాన కార్యాలయ భవనంలోని పర్యావరణ అనుకూలత, అక్కడి సిబ్బందికి చక్కటి పని వాతావరణాన్ని కూడా కల్పించింది.

## అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి నాంది : మంత్రి గుమ్మనూరు జయరాం



అమరావతి: డిసెంబర్ 23: అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని హోలగుంద మండలం నులువాయి గ్రామం నందు పాఠశాలలో నాడు నేడు ద్వారా దాదాపు రెండు కోట్లతో 13 గదులు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం హోలగుంద ఆర్బికే మూడును సర్పంచ్ తనయుడు పంపవతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులతో సమావేశంలో మాట్లాడుతూ.. సచివాలయం వ్యవస్థ ప్రారంభన నుండి ఇప్పటివరకు దాదాపు 20 కోట్లు అందజేసినట్లు తెలిపారు. నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సచివాలయం మూడు నందు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఇన్చార్జి నారాయణస్వామి, నాయకులు ప్రభుత్వ అధికారులు , పోలీస్ సిబ్బంది, తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలనీ రాష్ట్రాలను కోరిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో సబ్బుతో చేతులు కడుక్కోవడానికి వీలుగా సౌకర్యాలు కల్పించాలనీ, విద్యార్థులకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించడానికి వీలుగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వలనీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. స్వతంత్ర పైపుల ద్వారా నీటి సరఫరాతో పాటు, సాధారణ, స్థిరమైన సౌర విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తెచ్చే అవకాశాలను వేగవంతం చేయాలనీ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరడం జరిగింది.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు, సురక్షితమైన మంచినీటిని అందించడం, మొత్తం పరిశుభ్రతను నిర్వహించడం వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల పునరుద్ధరణ చాలా కాలంగా ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతగా పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ, జల శక్తి మంత్రిత్వ శాఖ; నీతి ఆయోగ్; గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా జారీ చేసిన అడ్వైజరీ లో పేర్కొనడం జరిగింది. స్వచ్ఛ్ భారత్ మిషన్–గ్రామీణ్ (ఎస్.బి.ఎం–జి); జల్ జీవన్ మిషన్ (జె.జె.ఎం) వంటి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొన్ని కార్యక్రమాలు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో చాలా ముందుకు సాగుతున్నాయి. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) పథకం పారిశుద్ధ్యం కోసం జన ఆందోళనగా రూపాంతరం చెందడంతో గ్రామీణ భారతదేశం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) రెండో దశ కింద, బహిరంగ మలవిసర్జన రహిత (ఓ.డి.ఎఫ్) స్థిరత్వం తో పాటు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. సంతృప్త విధానాన్ని అనుసరించి, పాఠశాలలతో సహా అభివృద్ధి చెందడంలో ఎవరూ వెనుక పడకుండా చూడాలన్నదే లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.

ఒ.డి.ఎఫ్. ప్లస్ కింద, గ్రామాల్లోని అన్ని పాఠశాలల్లో బయోడిగ్రేడబుల్ వ్యర్థాలతో పాటు, గ్రే వాటర్ నిర్వహణకు ఏర్పాట్లు ఉండేలా చూడాలని కూడా పేర్కొన్నారు. పాఠశాలల్లోని మరుగుదొడ్లు అన్నీ సక్రమంగా పనిచేసేలా నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. అయినప్పటికీ, వాటిలో కొన్ని సింగిల్ పిట్ నుండి ట్విన్ పిట్ లను తిరిగి అమర్చవలసి ఉంటుంది. సింగిల్ పిట్ నుండి ట్విన్ పిట్‌లకు తిరిగి అమర్చాలనే ప్రచారంలో భాగంగా ఇది చేయవచ్చు.

యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యు.డి.ఐ.ఎస్.ఈ) నివేదిక 2021–22 ప్రకారం మరుగుదొడ్లు, చేతులు కడుక్కోవడానికి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. సంతృప్త విధానాన్ని అనుసరించడం ద్వారా ఈ సౌకర్యాలను కల్పించాలని కేంద్రం రాష్ట్రాలను కోరింది. అదే విధంగా, అన్ని పాఠశాలల్లో సబ్బు సదుపాయంతో చేతులు కడుక్కోవడానికి సౌకర్యాలు సృష్టించవచ్చు. పరిశుభ్రతకు సంబంధించిన అన్ని అంశాలపై పిల్లలకు పరిశుభ్రత విద్యను అందించడం కూడా చాలా అవసరం. ఈ ప్రయోజనం కోసం, ప్రతి పాఠశాలలో కనీసం ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పరిశుభ్రత విద్యలో శిక్షణ పొందాలి, వారు పరిశుభ్రత ప్రవర్తనను నొక్కిచెప్పే ఆసక్తికరమైన కార్యకలాపాలతో పాటు, కమ్యూనిటీ ప్రాజెక్టుల ద్వారా పిల్లలకు శిక్షణ ఇవ్వాలి. పాఠశాలల్లో మంచి పరిశుభ్రత పద్ధతులను పెంపొందించడానికి, ఎన్.సి.ఈ.ఆర్.టి. అభివృద్ధి చేసిన ప్రాథమిక స్థాయిలో అనుబంధ విషయాలలో స్వచ్ఛతపై ఒక అధ్యాయం చేర్చబడింది.

జల్ జీవన్ మిషన్ కింద, పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలు, ఆశ్రమ శాలల్లో కుళాయి ద్వారా సురక్షితమైన నీటి సరఫరాను అందించడంతో పాటు, మన పిల్లల మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కూడా ఆ అడ్వైజరీ లో పేర్కొన్నారు. ముఖ్యంగా మహమ్మారి సమయంలో సురక్షితమైన తాగునీటిని ఖచ్చితంగా సరఫరా చేయడం ద్వారా చిన్న పిల్లల ప్రజారోగ్యం లక్ష్యంగా, ఈ క్లిష్టమైన కార్యక్రమాన్ని 2020 అక్టోబర్, 2వ తేదీన ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు, యు.డి.ఐ.ఎస్.ఈ.+ 2021–22 సమాచారం ప్రకారం, దాదాపు 10.22 లక్షల ప్రభుత్వ పాఠశాలల్లో, 9.83 లక్షలు అంటే సుమారు 96 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో ఈ తాగునీటి సదుపాయం కల్పించడం జరిగింది.

పాఠశాలల కోసం ఆయా గ్రామాల నీటి సరఫరా మౌలిక సదుపాయాలు పూర్తయ్యే వరకు వేచి ఉండకుండా, స్వతంత్ర పైపుల ద్వారా నీటి సరఫరాతో పాటు, సాధారణ, స్థిరమైన సౌర విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తెచ్చే అవకాశాలను కూడా పరిశీలించవచ్చునని, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు జారీ చేసిన అడ్వైజరీ లో పేర్కొనడం జరిగింది.

మన పిల్లల సంపూర్ణ ఆరోగ్యం, శ్రేయస్సు కోసం సురక్షితమైన నీటి సరఫరా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరింది.

15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్., జిల్లా మినరల్ ఫండ్స్ తో పాటు మరేదైనా ఇతర వనరుల కింద విడుదలయ్యే నిధుల నుండి మరుగుదొడ్ల మరమ్మతులు లేదా నిర్మాణం, చేతులు కడుక్కోవడానికి లేదా త్రాగునీటికి అవసరమైన నిధులను ఈ పథకాల ప్రస్తుత మార్గదర్శకాలను అనుసరించి వినియోగించుకోవచ్చు.

## తిరుపతి వెటర్నరీ వర్సిటీలో చిరుత సంచారం కలకలం..

అమరావతి: డిసెంబర్ 24:తిరుపతి వెటర్నరీ వర్సిటీలో కొన్ని రోజులుగా చిరుత సంచారం కలకలం రేపుతోంది. దీంతో వర్సిటీలో ఉండే విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. హాస్టల్ నుంచి బయటకు వెళ్లాలంటేనే భయంగా ఉందంటున్నారు. ఎప్పుడు ఎలా దాడి చేస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. దీంతో కొందరు విద్యార్థులు హాస్టల్ ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉండగా చిరుతను పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు రెండు బోన్లను ఏర్పాటు చేశారు.

## డిసెంబర్ 30 నుంచి గ్రూప్-4 దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఖుఖుఅ । రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్–4 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. నోటిఫికేషన్ ప్రకారం నేటి నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కావాలి. కానీ సాంకేతిక లోపం తలెత్తడం వల్ల దరఖాస్తులను డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 19వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని సూచించింది.గ్రూప్–4 పరిధిలో 9,168 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిన విషయం విదితమే. జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్, జూనియర్ ఆడిటర్ అండ్ వార్డ్ ఆఫీసర్ తదితర పోస్టులను భర్తీ చేయనున్నది. ఏప్రిల్ లేదా మే నెలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. తదితర వివరాలకు బిబజూబఞ.ణనీల.తిని వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు.గ్రూప్–4లో ముఖ్యంగా మూడు కేటగిరీలకు సంబంధించిన పోస్టులు అధికంగా ఉన్నాయి. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 6,859, వార్డు ఆఫీసర్ పోస్టులు 1,862, పంచాయితీరాజ్‌శాఖలో భారీ స్థాయిలో 1,245 పోస్టులు ఉన్నాయి.

## గత ఎన్నికల్లో 151.. ఈసారి వైనాట్ 175 : సీఎం జగన్

అమరావతి: డిసెంబర్ 24:గత ఎన్నికల్లో 151 సీట్లు వచ్చాయి.. ఈసారి వైనాట్ 175 సీట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందులలో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ? ఈసారి 175సీట్లకు 175 మనకు రావాల్సిందేనన్నారు. అంత బాగా పనిచేస్తున్నామన్నారు. గ్లాస్ లో 75శాతం నీళ్లున్నా గ్లాస్ లో నీళ్లే లేవని ప్రచారం చేస్తున్నారన్నారు. గతానికీ ఇప్పటికీ బడ్జెట్ లో చాలా తేడా ఉందన్నారు.

గత ప్రభుత్వం కన్నా ఇప్పుడు అప్పులు తక్కువే చేశామన్నారు. మరి గతంలో ఎందుకు మంచి పనులు చేయలేదని అన్నారు. కేవలం సీఎం మారడంతోనే పేదల తలరాతలు మారుతున్నాయన్నారు. మనకు ఓటు వేయని వారికీ మంచే చేస్తున్నామన్నారు. పులివెందులలో బస్టాండ్ కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని గతంలో చంద్రబాబు చెప్పారన్నారు. ఇక్కడ పనులు జరుగుతున్నాయని తెలిసి కావాలనే విమర్శలు చేశారన్నారు. రూ. 3లక్షల కోట్ల సాయాన్ని ఈ మూడేళ్లలో చేశామని సీఎం జగన్ అన్నారు.

## టెలికాం పరికరాల తయారీ సంస్థలకు మార్కెట్ మద్దతును అందించడానికి నిపుణుల బృందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:చైనా నుంచి టెలికాం పరికరాల దిగుమతికి సంబంధించి టెలికాం పరికరాల తయారీ సంస్థల నుంచి ఫిర్యాదులు అందాయి. పరికరాలను సమకూర్చుకునే వేలంలో పాల్గొనడానికి అర్హత పొందేందుకు, స్థాపిత లేదా భారతదేశంతో భూ సరిహద్దులను పంచుకునే దేశాల్లో ప్రయోజనకరమైన యాజమాన్యాన్ని కలిగి ఉన్న కంపెనీల నమోదును భారత ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అలాగే, దిగుమతి చేసుకున్న వస్తువుల గురించి తప్పుడు సమాచారం అందించడాన్ని నివారించడానికి హెచ్ఎస్ కోడ్‌లను క్రమబద్ధీకరించడానికి, వర్గీకరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ), ప్రజా సేకరణలు (భారత్‌లో తయారీకి ప్రాధాన్యత) (పీపీపీ-ఎంఐఐ) వంటి పథకాల ద్వారా దేశీయ టెలికాం తయారీ పరిశ్రమ ప్రోత్సాహకాలు అందుకుంటోంది. దేశంలో టెలికాం, నెట్‌వర్కింగ్ ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించడం పీఎల్ఐ పథకం లక్ష్యం. అదే సమయంలో పీపీపీ-ఎంఐఐ విధానం దేశీయ తయారీదారులకు ప్రజా సేకరణల విషయంలో ప్రాధాన్యత ఇస్తుంది. దేశీయంగా తయారైన పరికరాల ఎగుమతిని ప్రోత్సహించే చర్యలను సిఫార్సు చేసేందుకు టెలికమ్యూనికేషన్స్ విభాగం ఒక నిపుణుల కమిటీని నియమించింది.

10.03.2021న, టెలికాం లైసెన్స్‌లలో ఒక సవరణను టెలికమ్యూనికేషన్స్ విభాగం జారీ చేసింది. లైసెన్స్‌దారులంతా తమ టెలికాం నెట్‌వర్కుల ద్వారా విశ్వసనీయ ఉత్పత్తులను మాత్రమే 15.06.2021 నుంచి అందుబాటులోకి తీసుకురావాలని ఆ సవరణలో ఆదేశించడం జరిగింది. టెలికమ్యూనికేషన్ పరికరాలు విశ్వసనీయ ఉత్పత్తుల్లో, కాదో అంచనా వేయడానికి, లైసెన్సుదార్లకు తెలియజేయడానికి వీలు కల్పించేలా ఒక పోర్టల్‌ను కూడా ప్రారంభించడం జరిగింది.

రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ దేవుసిన్హ్ చౌహాన్ ఇవాళ ఈ సమాచారాన్ని అందించారు.

## బిఆర్ఎస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి.. ఈదురు ఐలయ్య

మహబూబాబాద్, డిసెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలంలోని కాన్వాయిగూడెం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాసాని కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పార్టీ ఇంచార్జి బొమ్మెరాబోయిన రాజు ఆధ్వర్యంలోఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పెద్దవంగర బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య 150 మంది ఓటర్లకు ముగ్గురిని ఇంచార్జిలుగా మరియు కన్వీనర్, కో-కన్వీనర్ లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

తరువాత వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ స్థాయి నుండి కార్యకర్తలు అందరు సీఎం కెసిఆర్ నాయకత్వంలో పార్టీ గెలుపుకు పనిచెయ్యాలని తెలిపారు.

మంత్రి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు సమిష్టిగా పనిచెయ్యాలని కార్యకర్తలను కోరారు.

అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి గ్రామానికి చెందిన సూరజ్ కు 40వేలు, ఉప్పలయ్య కు 60వేలు , వినోద కు 1లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

తరువాత పెద్దవంగర బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో పోచారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి బానోత్ జ్యోతికి 25వేల 500 వందల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

??ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు జనగాం సత్య నారాయణ,బానోత్ వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, పార్టీ నాయకులు మద్దెల ఆంజనేయులు,గ్రామ రైతు కోఆర్డినేటర్ ఈరెంటి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్,మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న,మండల రైతు సెల్ ఉపాధ్యక్షులు కొండం ముకుంద రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి, పోచారం గ్రామ పార్టీ అధ్యక్షులు కుకట్ల వీరన్న, నాయకులు సునవత్ బాలు, ఉపసర్పంచ్ తండాల చంద్రయ్య, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ముత్యం ఆంజనేయులు,గ్రామ పార్టీ కార్యదర్శి ఏడెలి యాకయ్య,విద్య కమిటీ చైర్మన్ సోమన్న, యూత్ అధ్యక్షులు బొమ్మెరా హరీష్ తదితరులు పాల్గొన్నారు..








# మోదీ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిన రంగాల్లో ఆరోగ్య సంరక్షణ ఒకటి: శ్రీ జ్యోతిరాదిత్య సింధియా

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:మోదీ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిన రంగాల్లో ఆరోగ్య సంరక్షణ ఒకటి అని కేంద్ర పౌర విమానయాన, ఉక్కు శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. ఈరోజు ఢిల్లీలో విలేకరులతో శ్రీ జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడారు. సమగ్ర ఆరోగ్య సంరక్షణకు విధానం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అనారోగ్యానికి కారణమయ్యే కారకాలను తొలగించడం, వ్యాధుల చికిత్స ను సమ్మిళితం చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు స్వస్థత పై దృష్టి సారించిందని అన్నారు. గత 7-8 ఏళ్లలో భారతదేశంలో ఆరోగ్య రంగంలో జరిగిన పని గత 70 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నారు.

ప్రజలందరికి సరసమైన మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడానికి గత 8 సంవత్సరాల కాలంలో ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని శ్రీ జ్యోతిరాదిత్య సింధియా అన్నారు.ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని శ్రీ సింధియా అన్నారు. సరసమైన ధరకు చికిత్స, ఔషధాలు అందించడం, గ్రామ స్థాయిలో ఆధునిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అభివృద్ధి చేయడం, మానవ వనరుల అభివృద్ధి, వ్యాధి నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ అందించడానికి పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి వివరించారు.

ఆరోగ్య సంరక్షణలో 'అంత్యోదయ' దార్శనికతను అమలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం నాణ్యమైన అత్యవసర ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు సరసమైన ధరలకు మందులు అందుబాటులోకి తెచ్చిందని శ్రీ సింధియా అన్నారు. ఆయుష్మాన్ భారత్ లో భాగంగా అమలు జరుగుతున్న ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పి ఎం-జె) ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం గా గుర్తింపు పొందిందని తెలిపారు.పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన అన్నారు. పీఎంజె కింద సుమారు 10.74 కోట్ల పేద, నిస్సహాయ కుటుంబాలు (సుమారు 50 కోట్ల మంది లబ్ధిదారులు) ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుపత్రుల్లో చేరే సమయంలో ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. దేశంలో 17.6 కోట్ల ఆయుష్మాన్ కార్డులు మంజూరు అయ్యాయని శ్రీ సింధియా తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు 28,800 కి పైగా ప్రభుత్వ , ప్రైవేటు ఆసుపత్రులను గుర్తించామని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన (పిఎం బిజెపి) పథకం కింద దేశవ్యాప్తంగా ఉన్న 8,800 జన ఔషధి ఫార్మసీ అవుట్ కేంద్రాల్లో 1,800 కంటే ఎక్కువ మందులు సరసమైన మరియు అధిక నాణ్యత గల అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు అమలు చేస్తున్నాదని శ్రీ సింధియా తెలిపారు. దీనిలో భాగంగా స్థిరమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించడానికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్ నెస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయని శ్రీ సింధియా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ అందించేందుకు గ్రామాల్లో పరీక్షల కోసం మెరుగైన సౌకర్యాలతో పరీక్ష కేంద్రాలు నెలకొల్పి సకాలంలో చికిత్స కోసం వ్యాధులను గుర్తిస్తున్నారని మంత్రి తెలిపారు. 2014కు ముందు దేశంలో 400 కంటే తక్కువ వైద్య కళాశాలలు ఉండేవని, గత ఎనిమిదేళ్లలో 200కు పైగా కొత్త వైద్య కళాశాలలు నెలకొల్పామని చెప్పారు. వైద్య విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు అమలు చేస్తున్నదని అన్నారు. దేశంలో 2014 కి ముందు ఏడు ఎయిమ్స్ మాత్రమే ఉన్నాయని తెలిపిన మంత్రి కేంద్ర ప్రభుత్వ పథకం కింద 22 కొత్త ఎయిమ్స్ ఏర్పాటుకు ఎయిమ్స్ ఆమోదం లభించింది అని అన్నారు. యోగా మరియు ఆయుష్ పై ప్రజలకు అవగాహన ఎక్కువగా ఉందని మంత్రి తెలియజేశారు. ప్రపంచంలో యోగా పట్ల ఆకర్షణ పెరిగింది అని అన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ అనేక వ్యాధుల నివారణకు సహకరించిందని తెలిపిన శ్రీ సింధియా పోషణ్ అభియాన్ మరియు జల్ జీవన్ మిషన్ పోషకాహార లోపాన్ని నియంత్రించడంలో సహాయపడుతున్నాయి అని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు కూడా నగరాల వైద్యుల నుంచి ప్రాథమిక సంప్రదింపులు పొందగలుగుతున్నారని శ్రీ సింధియా అన్నారు. నేషనల్ టెలిమెడిసిన్ సర్వీస్ ? ఇ సంజీవని వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరియు నిర్వహణ రిమోట్ గా ప్రారంభించడానికి ఐసిటి ని వినియోగిస్తున్నదని శ్రీ సింధియా వివరించారు. సమగ్ర డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ను ప్రారంభించిందని శ్రీ సింధియా తెలిపారు.

# వేడి తరంగాల వల్ల కలిగే ఒత్తిడి శ్వాస ఇబ్బందులను, మరణాలను పెంచుతుంది, సంతానోత్పత్తిని తగ్గిస్తుంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:హీట్ యాక్షన్ ప్లాన్ లను అభివృద్ధి చేయడానికి నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (ఎన్ డిఎంఎ), భారత వాతావరణ విభాగం (ఐఎండి) 23 రాష్ట్రాలతో కలిసి పనిచేస్తున్నాయని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) పర్సనల్, పబ్లిక్ గ్రీవియెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

పశువులపై వడగాలుల ప్రభావం గురించి ఈ రోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు డాక్టర్ జితేంద్ర సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, అధిక ఉష్ణోగ్రతలు వడగాడ్పుల పరిస్థితులకు దారితీసే రాష్ట్రాల్లో వేడి కార్యాచరణ ప్రణాళికలు అభివృద్ధి చేయబడుతున్నట్టు తెలిపారు.

అధ్యయనాల ప్రకారం, వేడి తరంగాల వల్ల కలిగే ఒత్తిడి శ్వాస ఇబ్బందులను, మరణాలను పెంచుతుంది, సంతానోత్పత్తిని తగ్గిస్తుంది, జంతువుల ప్రవర్తనను మారుస్తుంది. రోగనిరోధక ఎండోక్రైన్ వ్యవస్థను అణిచివేస్తుంది, తద్వారా జంతువులలో కొన్ని వ్యాధులకు అవకాశం పెరుగుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, హీట్ యాక్షన్ ప్లాన్ అనేది తీవ్రమైన వేడిమి సంఘటనలకు సమగ్ర ముందస్తు హెచ్చరిక వ్యవస్థ , సంసిద్ధత ప్రణాళిక అని చెప్పారు. తీవ్రమైన వేడి వల్ల దుర్బల జనాభాపై ఆరోగ్య దుష్ప్రభావాలను తగ్గించడానికి సంసిద్ధత, సమాచార-భాగస్వామ్యం ,ప్రతిస్పందన, సమన్వయాన్ని పెంచడానికి ఈ ప్రణాళిక తక్షణ ,దీర్ఘకాలిక చర్యలను అందిస్తుంది.

అనుకూల చర్యగా, ఐఎండి స్థానిక ఆరోగ్య విభాగాల సహకారంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణ కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించిందని, వేడి తరంగాల గురించి ముందస్తు హెచ్చరిక ,అటువంటి సందర్భాల్లో తీసుకోవలసిన చర్యలను సూచిస్తుందని ఆయన అన్నారు. హీట్ యాక్షన్ ప్లాన్ 2013 నుండి అమలులోకి వచ్చింది.

తీవ్రమైన వాతావరణ దృగ్విషయాలలో వేడి తరంగాలు ఒకటి, దీని కోసం ఐఎండి ముందస్తు హెచ్చరిక జారీ చేస్తుంది. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో దేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు, వడగాలులు గణనీయంగా పెరుగుతాయి. ప్రణాళిక ప్రయోజనం కోసం మార్చి చివరి వారంలో ఏప్రిల్, మే , జూన్ నెలల ఉష్ణోగ్రతల కోసం ఐఎండి సీజనల్ అవుట్ లుక్ ను జారీ చేస్తుంది. ఈ దృక్పథం ఈ సమయం వేడి తరంగాల అంచనా కూడా తెస్తుంది.

సీజనల్ అవుట్ లుక్ తరువాత రాబోయే రెండు వారాల పాటు ప్రతి గురువారం పొడిగించిన రేంజ్ అవుట్ లుక్ జారీ చేయబడుతుంది. దీనికి అదనంగా, రాబోయే ఐదు రోజుల పాటు వడగాల్పు హెచ్చరికతో సహా తీవ్రమైన వాతావరణానికి సూచన , రంగు కోడెడ్ హెచ్చరికలు ప్రతిరోజూ జారీ చేయబడతాయి.

ప్రణాళిక ప్రక్రియకు మద్దతు ఇచ్చేలా వడ గాడ్పులపై 24 గంటల పాటు చెల్లుబాటు అయ్యే అదనపు బులెటిన్ ను ఉదయం 8 గంటలకు) ఐఎండి న జారీ చేస్తుంది మరియు ఈ బులెటిన్ సంబంధిత అందరికీ కూడా చేరుతుంది.ఐఎండీ వెబ్ సైట్ లో హీట్ వేవ్స్ కోసం రూపొందించిన ప్రత్యేక పేజీలో కూడా ఈ బులెటిన్ లన్నీ పోస్ట్ చేయబడ్డాయి.

కనిష్ట ఉష్ణోగ్రత, తేమ ,గాలి ప్రభావంతో సహా 1600 గంటలకు ఐ ఎస్ టి ప్రత్యేక ఉష్ణ తరంగం దాని ప్రభావం బులెటిన్ (మార్చి నుండి జూన్ వరకు) జి ఐ ఎస్ జారీపై హీట్ వేవ్ మానిటరింగ్ మరియు ఫోర్కాస్టింగ్ సమాచారం.

కనిష్ట ఉష్ణోగ్రత, తేమ, గాలి ప్రభావం సహా జిఐఎస్ పై హీట్ వేవ్ మానిటరింగ్ ఫోర్ కాస్టింగ్ సమాచారం

ప్రత్యేక హీట్ వేవ్ ,దాని ప్రభావ బులెటిన్ (మార్చి నుండి జూన్) ను భారత కాలమానం ప్రకారం సాయంత్రం నాలుగు గంటలకు జారీ చేస్తుంది. గరిష్ట ఉష్ణోగ్రత, కనిష్ట ఉష్ణోగ్రత, తేమ, గాలి ,వ్యవధిని పరిగణనలోకి తీసుకొని నాలుగు వేడి వాతావరణ నెలలకు (మార్చి, ఏప్రిల్, మే మరియు జూన్) మొత్తం దేశం కోసం హీట్ వేవ్ ప్రమాదాల విశ్లేషణ పూర్తయింది.

వేడి తరంగాల ప్రభావాన్ని తీవ్రతరం చేసే విభిన్న వాతావరణ ప్రామాణికాల ఆధారంగా ప్రమాద స్కోర్లను గుర్తించడానికి ఇది దోహదపడుతుంది. ఈ స్కోర్లు భవిష్యత్తులో నిర్దిష్ట ప్రదేశాల కోసం హీట్ వేవ్ ప్రభావ-ఆధారిత హెచ్చరికలను ఉత్పత్తి చేయడానికి త్రెషోల్డ్ గా ఉపయోగించబడతాయి.

వడగాల్పులతో సహా వివిధ తీవ్రమైన వాతావరణ సంఘటనలకు ప్రభావ-ఆధారిత సూచనను జారీ చేయడానికి ఈ అట్లాస్ ఐఎండికి రిఫరెన్స్ గా పనిచేస్తుంది.

## కంబోడియాలో 3వ ఆసియాన్ దేశాల భారత క్షేత్రస్థాయ నవకల్పన పోటీలు విజేతగా నిలిచి భారతదేశానికి గర్వకారణంగా మారిన యువతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:భారతదేశానికి చెందిన శాలినీ కుమారి కంబోడియాలో జరిగిన 3వ ఆసియాన్ దేశాల క్షేత్రస్థాయ నవకల్పన పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. సర్దుబాటు చేయగల కాళ్లతో మార్పులు చేసిన వాకర్ తయారు చేశారామె. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశ్రమకు బదలాయించారు. దేశంలో కృత్రిమ అవయవాలు తయారు చేసే పేరువోసిన సంస్థ విస్కో రిహాబిలిటేషన్ ఎయిడ్స్ ద్వారా కొనుగోలు చేసే అవకాశముంది. బ్రిక్ అండ్ మోర్టార్ స్టోర్స్ ద్వారా, అమెజాన్ ఇండియా ద్వారా కూడా దేశంలోని సామాన్యులు కొనుగోలు చేసే అవకాశముంది.

కంబోడియా కోస్టీ ఛైర్మన్, సైన్స్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హాల్ సీంఫోంఫ్ నుంచి శాలినీ కుమారి ఈ బహుమతి అందుకున్నారు. ఈ విభాగం కాంబోడియాలోని ఇండస్ట్రీ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ మంత్రిత్వశాఖ కిందికి వస్తుంది. మొదటి బహుమతిగా శాలినీ కుమారికి 1500 అమెరికా డాలర్లు లభించాయి..

ఆసియాన్ కమిటీ ఆన్ సైన్స్ , టెక్నాలజీ, ఇన్నోవేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగిన 3 వ ఆసియాన్ ఇండియా క్షేత్రస్థాయి నవకల్పనల వేదికలో నేడు కాంబోడియాలోని నాంఫెన్ లో చివరిదైన మూడో రోజు ఫలితాలు ప్రకటించారు. పరిశ్రమలు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామంత్రి చేతులమీదుగా ఈ బహుమతి ప్రధాన జరిగింది. రెండు విభాగాలలో నవకల్పనలకు పోటీలు జరపటంతోబాటు విద్యార్థుల విభాగం ఏర్పాటు చేయటం, చర్చా వేదికల నిర్వహణ, ఆసియాన్ సభ్యదేశాల ప్రతినిధుల వక్తల ప్రసంగాలు, ప్రదర్శనలు జరిగాయి. భారత్ చాలామంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కంబోడియా గౌరవ మంత్రి మాట్లాడుతూ ఇలా పాల్గొనటం వలన ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. 9 దేశాలకు చెందిన వందకు పైగా సాంకేతిక పరిజ్ఞానాలను ఈ మూడు రోజుల ప్రదర్శనలో ప్రదర్శించారు. కాంబోడియాలో భారత రాయబారి రిచ్ పాల్ సింగ్, కంబోడియా సైన్స్ అండ్ టెక్నాలజీ అధిపతి డాక్టర్ జూరీనా మోక్తార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే సమయంలో వివిధ దేశాల ప్రతినిధులు కూడా చర్చలు జరిపారు.

రెండు, మూడు బహుమతులను ఫిలిప్పైన్స్, మయన్మార్ గెలుచుకున్నాయి. వారికి వెయ్యి డాలర్లు, 500 డాలర్లు చొప్పున ఇచ్చారు. మొత్తంగా క్షేత్రస్థాయి నవకల్పనలతో 9 దేశాలకు చెందిన 45 మంది పోటీపడ్డారు. విద్యార్థి విభాగంలో మొదటి రెండు బహుమతులు థాయిలాండ్ దక్కించుకోగా మూడో బహుమతి లావో పీడీఆర్ కు వచ్చింది. ఈ విభాగంలో 9 దేశాలకు చెందిన 37 మంది పోటీ పడ్డారు.

భారతదేశానికి చెందిన మొదటి బహుమతి విజేత శాలినీ కుమారి బీహార్ లోని పాట్నా నివాసి. ఆమెలోని శక్తిని ముందుగా భారత్ లోని నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ గుర్తించింది. ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్ మెంట్ కిందికి వస్తుంది.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి



కరీంనగర్, డిసెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్, హోంగార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ హాజరై గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనలను తిలకించారు. ఈసందర్భంగా సీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట యోగ, ధ్యానం, నడక ఏదో ఒకటి చేయాలని, వ్యాయామం చేయడం చాలా ముఖ్యమన్నారు. మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వర్తించేందుకు ఫిజికల్ ఫిట్‌నెస్ తప్పనిసరన్నారు. అలాగే సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయాలని, ఫిట్‌నెస్‌ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అలవరుచుకోవాలని, రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్, ఆర్ఐలు శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ సీనియర్లకు అగ్ని పరీక్ష

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ కాంగ్రెస్ సీనియర్లకు.. ఇప్పుడు అసలు సిసలు అగ్నిపరీక్ష ఎదురైందా? అంటే.. ఔననే అంటు న్నారు పరిశీలకులు. దీనికి కారణం.. వారు కోరుకున్నది జరగకపోగా.. వీరు ఎవరిపైనైతే.. తీవ్ర స్థాయిలో వ్యవహరిస్తున్నారో.. వారి విషయంలో పార్టీ అధిష్టానం సానుకూలంగా ఉందనే సంకేతాలు వచ్చాయి. దీంతో ఇప్పుడు ఈ వృద్ధ నేతలు ఏం చేస్తారు? ఎలా ముందుకు సాగుతారు? అనేది ఆసక్తిగా మారింది.ఆది నుంచి కూడా సీనియర్ నేతలు.. పీసీసీ చీఫ్ రేవంతరెడ్డిని విమర్శిస్తున్నారు. పక్క పార్టీ నుంచి వచ్చి.. ఎప్పటి నుంచో ఉన్న తమపై పెత్తనం చేస్తున్నారని.. వారు చెబుతున్నారు. అందుకే జగ్గారెడ్డి వీహెచ్ బట్టి విక్రమార్క వంటి వారు అసంతృప్తితోనే ఉన్నారు. అదేసమయంలో పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాకూర్పై జగ్గారెడ్డి ఫైర్ అవుతున్నారు. వీరిని మార్చేసి.. ఎవరికి పదవులు ఇచ్చినా సహకరిస్తామంటు న్నారు.కానీ హైకమాండ్ మాత్రం దీనికి ససేమిరా అంటోంది. అంతేకాదు.. అధిష్టానం దూతగా వచ్చిన మాజీ ముఖ్య మంత్రి దిగ్విజయ్ సింగ్ కూడా.. సీనియర్ల మాట వింటానని చెబుతూనే.. తాను చేయాల్సింది చేసేశారు. ఇది పెద్దలకు సంతృప్తినివ్వలేదు.ఆయన వచ్చారు... వెళ్లిపోయారు. పార్టీలో అన్నీ సర్దుకున్నాయని చెప్పారు. కానీ సీనియర్లు ఎదురు చూసింది.. డిమాండ్ చేసింది మాత్రం ఆయన చేయలేదు.ఈ పరిణామాలతో ఇప్పుడు సీనియర్లు ఏం చేస్తారు? అనేది ముందున్న ప్రశ్న. అయితే.. పార్టీ మారిపోవాలి. దీనికి పెద్దగా ఇప్పుడు స్కోప్ లేదు. వీరి వ్యవహార శైలిని ఇతర పార్టీలు కూడా జీర్ణించుకునే పరిస్థితి లేదు. లేదా వేరు కుంపటి పెట్టుకోవాలి. ఇది కూడా సాధ్యం కాదు. లేదా.. ఇప్పుడున్న వారితోనే అడ్జస్ట్ అయిపోవాలి. మరి ఏం చేస్తారో చూడాలి.

## తన తండ్రి రాజశేఖర్ రెడ్డికి.. నివాళులర్పించిన సీఎం జగన్



అమరావతి: డిసెంబర్ 24:దివంగతనేత..మాజీ సీఎం..తన తండ్రి రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు సీఎం జగన్.కాగా జగన్ వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి బయల్దేరి పులివెందుల వెళ్లి జగన్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. విజయ హోమ్స్ దగ్గర ఉన్న జంక్షన్‌ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి మరిన్ని అభివృద్ధి పనుల కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటారు. కదిరి రోడ్డు జంక్షన్, విస్తరణ రోడ్డును, నూతన కూరగాయల మార్కెట్, మైత్రి లేఅవుట్‌లో వైఎస్సార్ స్మారక పార్కును ప్రారంభిస్తారు.

ఆ తర్వాత రాయలాపురం నూతన బ్రిడ్జిని ప్రారంభిస్తారు. డాక్టర్ వైఎస్సార్ బస్ టర్మినల్‌ను ప్రారంభించి, బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఆ వెంటనే నాడు- నేడు ద్వారా అభివృద్ధి చేసిన అహోబిలాపురం పాఠశాలను ప్రారంభించి తిరిగి ఇడుపులపాయకు బయలుదేరి వెళతారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. ఆదివారం క్రిస్మస్ పండుగ సందర్భంగా పులివెందుల సీఎస్ఐ చర్చిలో కుటుంబ సభ్యులతో కలిసి సీఎం జగన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత తిరిగి తాడేపల్లి చేరుకోనున్నారు.

## సమాచార సాంకేతికత నిబంధనల్లో సవరణ లక్ష్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:డిజిటల్ నాగరికులు లేదా పౌరులకు పారదర్శక, సురక్షిత, విశ్వసనీయ, జవాబుదారీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండేలా చూడడం భారత ప్రభుత్వ లక్ష్యం.

ఇంటర్నెట్ విస్తరణ, ఎక్కువ మంది భారతీయులు ఆన్‌లైన్ వినియోగంలోకి మారడంతో హాని కలిగించే, తప్పుడు సమాచారం, ఆన్‌లైన్ నేరాలకు గురయ్యే అవకాశం కూడా పెరిగింది. భారతదేశంలో డిజిటల్ పర్యావరణ వ్యవస్థతో పాటు, అనుసంధానం అవుతున్న ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ రూపంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు, సాంకేతిక వేదికలకు సంబంధించిన గత నిబంధనల్లో కొన్ని బలహీనతలు, లోపాలు ఉన్నాయి. సమాచార సాంకేతికత చట్టం-2000 ద్వారా సమకూరిన అధికారాలతో, సమాచార సాంకేతికత (మాధ్యమాల మార్గదర్శకాలు ఉ డిజిటల్ మీడియా నైతిక నియమావళి) సవరణ నియమాలు-2022ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మాధ్యమాలు ఏ విధమైన సమాచారాన్ని చూపాలి, ప్రదర్శించాలి, అప్‌లోడ్ చేయాలి, ప్రచురించాలి, ప్రసారం చేయాలి, నిల్వ చేయాలి, పంచుకోవాలన్న నిర్దిష్ట అంశాలను ఈ నియమాలు సూచిస్తాయి. ప్రస్తుతానికి అమల్లో ఉన్న ఏదైనా చట్టాన్ని ఉల్లంఘించే సమాచారాన్ని మాధ్యమాలు తొలగించాల్సి ఉంటుంది. నాయస్థాన ఆదేశం ద్వారా లేదా ప్రభుత్వం లేదా అధీకృత సంస్థ శ్రీముఖం ద్వారా ఈ విషయాన్ని వాటికి తెలియజేయడం జరుగుతుంది. దీనికితోడు, వినియోగ దారుల ఫిర్యాదులు చేసినప్పుడు మాధ్యమాల్లోని ఫిర్యాదుల పరిష్కార అధికారులు ఏమీ చేయకపోయినా, ఏదైనా నిర్ణయం తీసుకున్నా దాని మీద అప్పీల్ చేయడానికి వినియోగ దారులను అనుమతించేందుకు గ్రీవెన్స్ అప్పిలేట్ కమిటీ(లు) ఏర్పాటుకు కూడా సవరించిన నియమాలు వీలు కల్పిస్తాయి. పేర్కొన్న నియమాలను విధిగా పాటించడంలో మాధ్యమాలు విఫలమైతే, ఐటీ చట్టంలోని సెక్షన్ 79 ప్రకారం మినహాయింపును అవి కోల్పోతాయి, పర్యవసాన చర్యలకు బాధ్యత వహిస్తాయి. ప్రాథమిక హక్కులు సంపూర్ణ హక్కులు కావు, సహేతుక పరిమితు లకు లోబడి ఉంటాయని భారత సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా చెప్పినందున, నిరాధార విమర్శలు చేయడం తప్పు.

భారత పౌరులకు రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన హక్కు అమలయ్యేలా చూడడం కేంద్ర ప్రభుత్వ నియమాల రూపకల్పన విధానం లక్ష్యం. ఆ లక్ష్యానికి అనుగుణంగా, రాజ్యాంగం ప్రకారం భారత పౌరులకు అందిన హక్కులను గౌరవించాలని సామాజిక మాధ్యమాలు సహా అన్ని మాధ్యమాలకు 'సవరించిన నియమావళి' స్పష్టం చేసింది.

రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఇవాళ ఈ సమాచారాన్ని అందించారు.

# కోవర్టుల యాక్షన్స్ నా దగ్గర చెల్లవు : ఎమ్మెల్యే రేగా కాంతారావు

ఖమ్మం, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి): ్య రేగా కాంతారావు. కోవర్టుల యాక్షన్స్ నా దగ్గర చెల్లవు.. నేను ప్రెజెంట్? మాజీని కాదు అన్నారు. అతి వినయం దృష్ట లక్షణం.. గమనించలేనంత పరిస్థితిలో నేను లేను.. అన్ని పరిక్షిస్తున్నా పిల్లి పాలు త్రాగేటప్పుడు ఎవరు చూడలేదు అనుకుంటుంది అన్నారు. ఎవరు ఎక్కడ ఎవరెవరితో ప్రత్యక్షం అవుతున్నారో అంతా నాకు తెలుసు అన్నారు. నా దగ్గర యాక్టింగ్ పనిచేయదు.. కోవర్టులున్నారు జాగ్రత్త అని, బీఆర్ఎస్ సైనికులు అప్రమత్తంగా చాకచక్యంగా వ్యవహరించండి అని రేగా కాంతారావు వ్యాఖ్యలు చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**-మృతుల కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ గారు**



మెదక్, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి):మెదక్ పట్టణంలో శనివారం ఉదయం విధుల్లో ఉన్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు వారి గృహాలకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు. మెదక్ పట్టణంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు మృతి చెందగా ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన స్థలంలో మృతి చెందిన నర్సమ్మ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు ఆమెకు నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్సీ గారితో స్థానిక కౌన్సిలర్లు రాజలింగం, ఒడ్డి వసంత రాజులు, మాజీ కౌన్సిలర్ లు రాజు, ఐతారం నర్సింలు ఉన్నారు. అనంతరం ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో మరణించిన యాదమ్మ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్సీ గారు ఆమెకు నివాళులర్పించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్సీ గారితో పాటు కౌన్సిలర్ లు అవారి శేఖర్, మాడిశెట్టి సుమన్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారు మీడియాతో మాట్లాడుతూ ఈరోజు రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ కార్మికులు మరణించిన విషయం తనకు తీవ్రగ్భ్రాంతి కలిగించిందని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని ఎమ్మెల్సీ గారు అన్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ద్వారా మున్సిపల్ శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ గారు పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 5 నుంచి దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర.. ఏర్పాట్లపై మంత్రి జగదీశ్ రెడ్డి సమీక్ష



సూర్యాపేట , డిసెంబర్ 24:రాష్టంలో రెండో అతి పెద్ద జాతర అయిన దురాజ్‌పల్లి పెద్ద గట్టు జాతరను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో జరిగే పెద్దగట్టు మహాజాతరకు 15 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ మంది రానున్న నేపథ్యంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌కు మంత్రి సూచించారు. అదే విధంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. మిషన్ కాకతీయ ద్వారా సరిపడా నీటిని అందించాలని, ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా పారిశుధ్య నిర్వహణను చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు. లైటింగ్ , మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు కల్పించాలని, భక్తులు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పడకూడదని చెప్పారు. ఇక ఇక్కడికి వచ్చే భక్తులు ఒక రోజు మొత్తం ఉండే సంప్రదాయం ఉండటంతో.. స్థానికు రైతులకు పంట పరిహారం అందజేసి 150 ఎకరాలు సేకరించామని మంత్రి తెలిపారు. గతంలో నీరు లేక గట్టు పరిసర భూములు బీడు భూములుగా ఉండటంతో భక్తులు అందులో బస చేసే వారని, కానీ ప్రస్తుతం కాళేశ్వరం జలాలు వస్తుండటంతో పెద్దగట్టు పరిసరాలు పంట పొలాలుగా మారిపోయాయని తెలిపారు. ఈ నేపథ్యం లో భక్తుల సౌకర్యం కోసం రైతులను ఒప్పించి 150 ఎకరాలను సేకరించడం జరిగిందన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో పాటు పెద్ద గట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, పెన్ పహాడ్ ఎంపిపి నెమ్మాది భిక్షం, చివ్వెంల వైస్ ఎంపిపి జీవన్ రెడ్డి, ఉప్పల ఆనంద్, స్థానిక కౌన్సిలర్ లక్ష్మి మకథ్ లాల్, బాషా మియా తదితరుల పాల్గొన్నారు

# పాన్, ఆధార్ లింక్‌పై కేంద్రం కీలక ప్రకటన..

-పాన్ కార్డు - ఆధార్‌కార్డుల అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆధార్ అనుసంధానం లేని పాన్‌కార్డులు 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చెల్లవని స్పష్టం చేసింది. 2023 మార్చి 31లోగా పాన్‌కార్డును ఆధార్‌తో లింక్ చేయించాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఒక ప్రకటనలో కోరింది. ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారం, మినహాయింపు వర్గం పరిధిలోకి రాని పాన్ హోల్డర్లందరూ 31-3-2023లోపు తమ పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడం తప్పనిసరని తెలిపింది. ఆధార్ కార్డు అనుసంధానం చేయని పాన్‌కార్డులు పని చేయవని హెచ్చరించింది.

# ప్రతి పల్లె ప్రగతి బాటలో : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మెదక్, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి ):ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల సామాజిక బాధ్యత నిధుల ద్వారా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం పోచారం గ్రామంలో కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో వ్యవసాయ పొలాలకు ఫార్మేషన్ రోడ్డు, 25 లక్షల రూపాయలతో అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 20 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. మొత్తం కోటి 95 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో వీటిని చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ? గత ప్రభుత్వాల హయాంలో గ్రామీణ ప్రాంతాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు

. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాల అమలులో సైతం ముందంజలో ఉన్నామన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జగన్, ఉప సర్పంచ్ రాజు, ఎంపీటీసీ మమతా బిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, తలారి బిక్షపతి, గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెసర్స్ టిఎఎస్ఎల్‌కు 50 ఎకరాల భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపిన ఎఎఐ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:దేశంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రాంతీయ రవాణా విమానం మరియు అనుబంధ పరికరాలతో సహా విమానాల తయారీ ని ప్రభుత్వం ప్రోత్సహించి మరియు సులభతరం చేస్తోంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) అభివృద్ధి చేసిన హిందుస్తాన్ -228 (అప్గ్రేడెడ్) తరహా పౌర విమానం ప్రాంతీయ రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి ఉపకరిస్తుంది. ఈ టర్బో ప్రాప్ విమానం 19 సీట్లు కలిగి ఉంటుంది. 19 సీట్ల తేలిక పాటి రవాణా విమానం - సార్స్ ఎంకెఐఐ రూపకల్పన, అభివృద్ధి మరియు ధృవీకరణ కోసం కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) - నేషనల్ ఏరోస్పేస్ లేబొరేటరీస్ (ఎన్ఏఎల్) తో హెచ్ఏఎల్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

"ఆత్మనిర్భర్ భారత్" సాధన కోసం టాటా అడ్వాన్స్ సిస్టమ్ లిమిటెడ్ (టిఎఎస్ఎల్) (ఎయిర్ బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ సహకారంతో) ద్వారా సి -295 మిలిటరీ ట్రాన్స్ పోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ కోసం వడోదర విమానాశ్రయంలో ఫైనల్ అసెంబ్లీ లైన్ మరియు ఎమ్ ఆర్ ఓ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) 50 ఎకరాల భూమిని టిఎఎస్ఎల్ కు కేటాయించడానికి ఆమోదం తెలిపింది. దీనికి 30.10.2022 న శంకుస్థాపన జరిగింది.

ప్రస్తుతం అమలులో ఉన్న విధానం విమానాల దేశీయ తయారీకి వీలు కల్పిస్తుంది. భారతదేశంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ప్రాంతీయ రవాణా విమానం మరియు అనుబంధ పరికరాలతో సహా విమానాల తయారీని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. దీనికోసం అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) అభివృద్ధి చేసిన హిందుస్తాన్ -228 (అప్గ్రేడెడ్) తరహా విమానం ప్రాంతీయ రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి సహాయపడుతుంది. ఈ టర్బో ప్రాప్ విమానం 19 సీట్లు కలిగి ఉంటుంది. 19 సీట్ల తేలిక పాటి రవాణా విమానం - సార్స్ ఎంకెఐఐ రూపకల్పన, అభివృద్ధి మరియు ధృవీకరణ కోసం కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) - నేషనల్ ఏరోస్పేస్ లేబొరేటరీస్ (ఎన్ఏఎల్) తో హెచ్ఏఎల్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.పశ్చిమ బెంగాల్ లో ప్యాసింజర్ విమానాల తయారీకి డిఫెన్స్ కారిడార్ తరహాలో స్పెషల్ ఎకనామిక్ జోన్ లేదా ఏవియేషన్ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంత్రిత్వ శాఖకు అందలేదు.

భారతీయ విమానయాన రంగం అభివృద్ధికి సహకరించే విధంగా జాతీయ పౌర విమానయాన విధానం, 2016 రూపొందిందింది. ఎయిర్ లైన్స్, విమానాశ్రయాలు, సరుకు రవాణా, నిర్వహణ, మరమ్మత్తులు అండ్ ఓవర్ హాల్ (ఎమ్ ఆర్ ఓ) సేవలు, జనరల్ ఏవియేషన్, ఏరోస్పేస్ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి లాంటి వివిధ విమానయాన అనుబంధ రంగాలు సమగ్రంగా అభివృద్ధి సాధించేలా చూడాలన్న లక్ష్యంతో జాతీయ పౌర విమానయాన విధానం, 2016 కు రూపకల్పన చేయడం జరిగింది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (రిటైర్డ్) జనరల్ వికె సింగ్ ఈ రోజు లోక్ సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు

# ఇయర్ ఎండింగ్‌లో అటు జగన్ ఇటు బాబు అక్కడే ఫోకస్

అమరావతి డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); కొద్ది రోజులు గడిస్తే చాలు కొత్త ఏడాదితో సరికొత్తగా క్యాలెండర్ స్టార్ట్ అవుతుంది. ఇదిలా ఉంటే 2022లో కరోనా బాగా తగ్గి భారీ ఊరట ఇవ్వడంతో ఏపీ రాజకీయం అంతా జనాల చెంతకు చేరింది. ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కే కార్యక్రమాన్ని తన తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుంచి జిల్లాల దాకా తీసుకువచ్చారు. భారీ సభలు పెట్టి జనం మధ్యలో బటన్ నొక్కి ఇదిగో మీ నగదు అంటూ ఖాతాలలోకి నేరుగానే వేస్తున్నారు. ఈ సందర్భంగానే జగన్ తాను ప్రభుత్వం చేసే మంచిని చెప్పాలనుకుంటునంది విపక్షాలను విమర్శించాలనుకుంటున్నదీ కూడా అన్ని చెబుతున్నారు. ఒక విధంగా జగన్ ప్రభుత్వ సభలలోనే తన పార్టీ గురించి నాలుగు మంచి మాటలు చెప్పుకుంటున్నారు. ఎన్నికల ప్రచారాన్ని కూడా అలా చేసుకుంటూ వస్తున్నారు. మరి చంద్రబాబు ఊరుకుంటారా. ఆయన కూడా జిల్లాల టూర్లు చేస్తున్నారు. అన్ని చోట్లా ఆయన హడావుడిగా తిరుగుతున్నారు. ఏపీ సర్కార్ బడాయి కబుర్లు అంటూ జనంలోనే వైసీపీ గుట్టు బయటపెడుతున్నారు. 2022లో బాదుడే బాదుడు అంటూ స్టార్ట్ చేసి అన్ని జిల్లాలు తిరిగిన బాబు ఏడాది చివరకు వచ్చేసరికి ఇదేమి ఖర్మ అంటూ మరో కార్యక్రమాన్ని ఎత్తుకున్నారు. దాంతో జిల్లాల పర్యటనలు చేస్తూ వస్తున్నారు. ఇక బాబు ఏపీలో ఉన్న రాయలసీమ కోస్తా గోదావరి జిల్లాలలో టూర్లతో పాటు ఇయర్ ఎండింగ్ లో ఉత్తరాంధ్రాను ఎంచుకున్నారు. మూడు రోజుల విజయనగరం జిల్లా టూర్ ను బాబు పెట్టుకుని జగన్ సర్కార్ మీద హాట్ హాట్ కమెంట్స్ చేస్తూ వస్తున్నారు. ఏపీలో సైకో పాలన అంతం కావాలని సైకిల్ పాలన తిరిగి రావాలని ఆయన ప్రజలకు పిలుపు ఇస్తున్నారు. వచ్చేది మన ప్రభుత్వమే అంటున్నారు. ఉత్తరాంధ్రా టీడీపీకి కంచుకోట. కాబట్టి ఇక్కడ నుంచే గేర్ మార్చి స్పీడ్ పెంచాలని బాబు చూస్తున్నారు. ఇక జగన్ కూడా విశాఖ శ్రీకాకుళం జిల్లాలకు ఈ ఏడాదితో అనేక సార్లు వచ్చారు. అనేక కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. ఈ ఏడాది ఎండింగ్ లో ఫైనల్ టచ్ ని ఆయన ఉత్తరాంధ్రాలో ఇస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నర్సీపట్నంలో ఎనిమిది వందల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను జగన్ ఈ నెల 28న తన జిల్లా టూర్ లో శ్రీకారం చుడుతున్నారు. అలాగే నర్సీపట్నంలో ఆ రోజున మెడికల్ కాలేజీకి ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సాగునీటి ప్రాజెక్టులకు కూడా శ్రీకారం చుట్టనున్నారు. మొత్తానికి అటు జగన్ కానీ ఇటు బాబు కానీ 2022 చివరల్లో లాస్ట్ పంచ్ అన్నట్లుగా ఉత్తరాంధ్రాకే అధిక ప్రయారిటీ ఇవ్వడం విశేషం.

# ఆర్మూర్ అర్బన్ పార్క్ తెలంగాణకే తలమానికం : ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



ఆర్మూర్, డిసెంబర్ 24: ఎంతో ప్రతిష్టాత్మకంగా తల పెట్టిన ఆర్మూర్ అర్బన్ పార్క్ తెలంగాణకే తలమానికంకానుందని పీయూసీ చైర్మన్,ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి వెల్లడించారు. ఆరు కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్ ఉన్న ఉన్న ఏకైక పార్క్ , తెలంగాణలోనే అతిపెద్ద వాచ్ టవర్ ను త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామని ప్రకటించారు. నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా శనివారం మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్ గ్రామం వద్ద ఆర్మూర్ అర్బన్ పార్క్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై పార్క్ నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. అటవీశాఖ పర్యవేక్షణలో ఆర్మూర్ అర్బన్ పార్క్ నిర్మాణం జరుగుతున్నదన్నారు. మొత్తం 470 ఎకరాల్లో చేపట్టిన ఈ పార్క్ నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్కులో నిర్మాణం వంటి పనులకు ఇప్పటికే ఆరు కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు జీవన్ రెడ్డి వివరించారు. ఈ నిధులను మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు రుణపడి ఉంటామన్నారు.

మరో అయిదు కోట్ల రూపాయల ఖర్చుతో పార్కు సమీపంలో ఉన్న చిన్నపూర్ చెరువుతో పాటు గాజులకుంట, ఇనాయి కుంటలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. బోటింగ్ ఏర్పాటు, మినీ ట్యాంక్ బండ్ ల నిర్మాణం వంటి పలు పనులు చేపడతామన్నారు. 300ఎకరాల అటవీ విస్తీర్ణం స్పష్టంగా కనిపించేలా ఎతైన గుట్టపై 30ఫీట్ల ఎత్తులో వాచ్ టవర్ ను నెలకొల్పామని వెల్లడించారు. ఈ వాచ్ టవర్ లో మూడు ఫ్లోర్లు ఉన్నాయన్నారు. ఈ వాచ్ టవర్ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్దదవుతుందన్నారు.

# సిఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినా ఎంపిటిసి, సర్పంచ్.



మహబూబాబాద్, డిసెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలంలోని గిరిజనుల అభివృద్ధికి మరియు రెడ్డికుంట తండాకు విశేషంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్రావు,ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు చిత్రపటాలకు రెడ్డికుంట తండాలో పాలాభిషేకం చేయడం జరిగింది. మంత్రి తన నిధుల నుండి ప్రత్యేకంగా పెద్దవంగర నుండి వయా రామచంద్ర తండా నుండి రెడ్డి కుంట తండా మీదుగా బొమ్మకల్ వరకు డబల్ రోడ్ , పోచారం నుండి గొట్టిపర్తి వరకు , పెద్దవంగర మండల కేంద్రం వరకు డబల్ బి టి రోడ్ దాదాపు 15 కోట్లు మరియు రెడ్డి కుంట తండా గ్రామపంచాయతీ బిల్డింగు 20 లక్షలు సాంక్షన్ చేసి కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్ ఎంపీటీసీ రవీందర్ నాయక్ , సర్పంచ్ జగ్గు నాయక్ ,పార్టీ అధ్యక్షుడు సీతా నాయక్ ,కార్యదర్శి సోమన్న నాయక్, జామల నాయక్ , హేమాని నాయక్, సోమని ,వెంకట్ రామ్ నాయక్, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ అంటే ప్రేమ, ఓర్పు, సహనానికి ప్రతీక-రెవరెండ్ టి.వై పాల్



హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );క్రిస్మస్ అంటే ప్రేమ, ఓర్పు,సహనానికి ప్రతీకని రెవరెండ్ టి.వై పాల్ అన్నారు.తెలంగాణా ఇన్సూరెన్స్ సర్వేయర్స్ వేల్ఫర్ అసోసియేషన్ ఆద్వర్యం లో అఫ్జిగుడలోని అసోసియేషన్ కార్యాలయం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణా ఇన్సూరెన్స్ సర్వేయర్స్ వేల్ఫర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు గుర్రం నర్సింహులు ఆద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి రెవరెండ్ టి.వై పాల్ ముఖ్య అతిధిగా విచ్చేసి కేకును కట్ చేసి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మానవుడు ఓర్పు తో సహనాన్ని పాటిస్తూ ప్రేమ బావాన్ని కలిగి ఉండి సమాజ సుఖ సంతోషాలకు బాసటగా నిలువాలని ఉద్భోదించారు. ఈ కార్యక్రమం లో వేల్ఫర్ అసోసియేషన్ బోర్డ్ కోర్ కమిటి సబ్యులు పడాల వెంకటేశం,శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్,మల్లి కార్జున్,జాన్సన్,జయకుమార్, విజయ రెడ్డి, సురేష్, బాస్కర్, ఫీటర్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వమంటూ బీజేపీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటు : మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యపేట, డిసెంబర్ 24: కేంద్రంలో ఉన్నది రైతు ప్రభుత్వమంటూ బీజేపీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. శనివారం సూర్యపేటలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ హయాంలో వ్యవసాయానికి తెలంగాణాకు ఎక్కువ నిధులు కేటాయించామని కిషన్ రెడ్డి , ఉపాధి హామీ నిధులు పక్కదారి పట్టించారని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు.

బీజేపీ నాయకుల మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వారిని చూసి నవ్వుకుంటున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వ్యవసాయాన్ని కార్పొరేట్ల కు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చేపట్టిన ఫలితంగా మోదీ రైతులకు క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు.

ఢిల్లీలో రైతులు మోదీ గో బ్యాక్ అంటుంటే తెలంగాణ సరిహద్దు గ్రామాలు తమను తెలంగాణలో కలపాలని కోరుతున్నారని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాల కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




మెదక్, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి): ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. శనివారం ఉదయం పటాన్ చెరు పట్టణ పరిధిలోని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏపీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 5కే రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కనీసం గంట సమయం వ్యాయామానికి సమయం కేటాయించాలని అన్నారు. దీని ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యత లభిస్తుందని అన్నారు.

గత 20 సంవత్సరాలుగా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎండి సంజీవరెడ్డి, భారీ సంఖ్యలో ఏపీఆర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.


ఆహ్వానం

పాపినేని పుస్తకాల పరిచయ సభ



అధ్యక్షులు
మోదుగుల రవికృష్ణ
ప్రముఖ సాహిత్య పరిశోధకులు

ముఖ్యఅతిథి
డొక్కా మాణిక్యవరప్రసాద్
శాసనమండలి సభ్యులు

లోయలూ శిఖరాలూ పరిచయం
ఎమ్వీ రామిరెడ్డి
ప్రముఖ కవి, కథకుడు

సరళరేఖలు పరిచయం
ఉమ నూతక్కి
ప్రముఖ రచయిత్రి

వేదిక
RVRR B.Ed. కళాశాల
జేకేసి కళాశాల ఎదురు
గుంటూరు

సమయం
25.12.22 ఆదివారం
ఉ.10 గంటలకు

నిర్వహణ
సోమేపల్లి వెంకటసుబ్బయ్య
ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

# నిధులు దారి మళ్లించి కేంద్రంపై నిందలు వేస్తే ఊరుకోం



కామారెడ్డి, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి): ఉపాధి హామీ పథకం గైడ్ లైన్స్ లో లేని పనులు చేసి కేంద్ర ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారురైతు వేదికలపై ప్రధాన మంత్రి పోటో పెట్టమంటే అరెస్టులు చేసి ఈ రోజు కేంద్రం పైసలు ఇస్తలేదు అని నిధులు వేయటం విడ్డూరంగ్రామాల్లో అభివృద్ధి కోసం వాడే ప్రతీ పైసా కేంద్ర ప్రభుత్వానిదేకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయంలో చర్చకు సిద్ధంధర్నా లో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డిఉపాధి హామీ నిధులను దారి మళ్లించి కేంద్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ పార్టీ తీరుకు నిరసనగా కామారెడ్డి మున్సిపల్ ముందు కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ధర్నారైతుల కల్లాలు కడితే ప్రధాని మోదికి కడుపు మంట ఎందుకు ఉంటుందిరైతాంగం చల్లగా ఉంటే మోడీ సంతోషిస్తారుధర్నా చేసే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందిస్వాతంత్ర్యం వచ్చాక అధికారంలో ఉన్న పార్టీ ధర్నాలు చేయడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే చెల్లిందిఉపాధి పనుల నిధులు వాపస్ అడుగుతున్నందుకు ధర్నా చేయడం విడ్డురంగా ఉందిఒక్క రైతు కల్లం నిర్మించడానికి అయ్యే ఖర్చు 85,473 రూపాయలుకామారెడ్డి నియోజకవర్గంలో బిక్కనూర్ మండలంలో 120, బిబిపేట 68, దోమకొండ 75, కామారెడ్డి 51, మాచారెడ్డి 109, రాజంపేట మండలాల్లో 73 కల్లాలు నిర్మించగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 1693 రైతు కల్లాలకు 12.23 కోట్లు ఖర్చు చేశారురాష్ట్రం మొత్తం మీద 87018 రైతు కల్లాలు నిర్మించాలని కేంద్రం అనుమతి ఇస్తే చేతకాని ఈ ప్రభుత్వం కేవలం 14320 కల్లాలు మాత్రమే నిర్మించిందికల్లాల నిర్మాణానికి 93 కోట్లు ఖర్చు చేసింది80 వేల కల్లాలు నిర్మించాలని చెప్పిన కేంద్ర ప్రభుత్వం గొప్పదా.. చేతకాక 14 వేలు మాత్రమే నిర్మించిన రాష్ట్ర ప్రభుత్వం గొప్పదా రైతులు ఆలోచించాలిరైతు వేదికలు కామారెడ్డి నియోజకవర్గంలో 25, ఎల్లారెడ్డి నియోజకావర్గంలో 35, జుక్కల్ నియోజకవర్గంలో 34, స్పీకర్, డీసీసీబీ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న బాన్సువాడ నియోజకవర్గంలో కేవలం 10 రైతు వేదికలు మాత్రమే నిర్మించారుజిల్లాలో మొత్తం 104 రైతు వేదికలు నిర్మించి ఒక్కొక్క రైతు వేదికకు 22లక్షల చొప్పున 22.88 కోట్లు ఖర్చు చేశారుఈ లెక్కలు ఎన్ఆర్ఈజీఎస్ నివేదిక ప్రకారం వచ్చినవిరైతు కల్లాలు, రైతు వేదికలు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించడానికి 30 శాతం లేబర్ కు, 70 శాతం మెటీరియల్ కు ఖర్చు చేయాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కాంట్రాక్టర్ల ద్వారా నిర్మాణం చేపట్టి అవినీతికి పాల్పడిందిఉపాధి హామీ గైడ్ లైన్స్ ప్రకారం పథకంలో ఉన్న పనులు మాత్రమే చేపట్టాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం నిధులను దారి మళ్లించి ఇతర పనులు చేపట్టిందినిధులను కాంట్రాక్టర్ల పరం చేసి అవినీతికి పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై కొరడా ఝులిపిస్తూ నిధులను వాపస్ ఇవ్వాలని కోరిందిరైతు వేదికలు, కల్లాల నిర్మాణం కోసం కావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిందిఅలా చేయకుండా ఇష్టానుసారం పనులు చేపట్టి అవినీతికి పాల్పడిందిఇదంతా చెప్పుకోలేని బీఆర్ఎస్ నాయకులు ఉపాధి నిధులు వెనక్కి ఇవ్వమంటోంది అని కేంద్రంపై నెపం నెడుతోందిజిల్లాలో ఉన్న స్పీకర్, విప్, ఎమ్మెల్యేలు, రైతు సమన్వయ సమితి నాయకులు, డిసిసిబి చైర్మన్లు ఎవరైనా అధికారులను తీసుకుని చర్చకు వస్తే మీడియా ముందు మాట్లాడుదాంసాక్షాలు లేకుండా ఏది పడితే అది మాట్లాడవద్దు గంప గోవర్ధన్ గారుమీరు ఎక్కడికి రమ్మన్నా వస్తా.. ఓపెన్ డిబేట్ పెడదాం.. నిధులపై చర్చిద్దాం.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు విపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్, కౌన్సిలర్ లు మానస, రవి, ప్రవీణ్, శ్రీనివాస్, నరేందర్, నాయకులు రమేష్ రెడ్డి, చారీ, గంగారెడ్డి, రాజేష్, నక్క రాజు, ఆంజనేయులు, దట్టేశ్వరి, యాదమ్మ, హారిక, నేహాల్, సంతోష్ రెడ్డి, , శ్రీధర్, లింగం, వెంకట లతో పాటు 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యత మైన వస్తువులను ఎంచుకొని కొనుగోలు చేయాలి- కలెక్టర్




కామారెడ్డి, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి): వినియోగదారులు నాణ్యమైన వస్తువులను ఎంపిక చేసుకొని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి ఉన్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్స్ హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వినియోగదారులు హక్కుల గురించి తెలుసుకోవాలని సూచించారు. మార్కెట్లో వినియోగదారుడు తనకి ఇష్టమైన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వినియోగదారుడు మోసపోతే కేసు వేస్తే న్యాయం జరుగుతుందని చెప్పారు. ఐఎస్ఐ మార్క్ నాణ్యతకు చిహ్నంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు చదువుకునే వయసు నుంచి వస్తువుల నాణ్యత పై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని పద్మ మాట్లాడారు. బిఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేష్ తన్నీరు వస్తువుల నాణ్యతను ఐఎస్ ఐ మార్కు ద్వారా గుర్తించవచ్చని పవర్ ప్రజెంటేషన్ ద్వారా వినియోగదారులకు వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ గోరేనందు ప్రసాద్ యాదవ్, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి ప్రత్యేక దర్శనానికి ఆన్‌లైన్‌లో టికెట్లు .. 40 నిమిషాల్లో రెండు లక్షల టికెట్లు విక్రయాలు పూర్తి

తిరుపతి, డిసెంబర్ 24:నూతన ఆంగ్ల సంవత్సరాది, వైకుంఠ ఏకాదశి సందర్భంగా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల ఆన్ లైన్ కోటాను టీటీడీ విడుదల చేసింది. జనవరి 1 నుంచి 11 వరకు పది రోజులపాటు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన మొత్తం 2.20 లక్షల టికెట్లను ఆన్‌లైన్‌లో శనివారం అందుబాటులో ఉంచగా టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ప్రారంభమైన 40 నిమిషాల్లోనే టికెట్లన్నీ అమ్ముడుపోయాయి.

ఇది తెలియక భక్తులు గంటల తరబడి వెబ్‌సైట్‌లో టిక్కెట్ల కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. కాగా మరోవైపు సర్వ దర్శనం భక్తులకు జనవరి 1న ఆఫ్‌లైన్ విధానంలో తిరుపతిలో టీటీడీ టోకెన్లను కేటాయించనుంది. తిరుపతిలోని 9 కేంద్రాల ద్వారా రోజుకు 50 వేల చొప్పున 5 లక్షల టిక్కెట్లను టీటీడీ విడుదల చేయనుంది. జనవరి 2 న వైకుంఠ ఏకాదశి, 3 న వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ బోర్డు విస్తృత ఏర్పాట్లు చేసింది.

# కేసీఆర్ వ్యక్తి కాదు..ఆయనో శక్తి : మంత్రి వేముల



నిజామాబాద్, డిసెంబర్ 24: దేశ శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతవరకైనా కొట్లాడుతారని, ఆయన వ్యక్తి కాదు ఓ శక్తి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్,మోర్తాడ్ మండలాలకు చెందిన బీజేపీ,కాంగ్రెస్,బీఎస్పీ పార్టీలకు చెందిన వార్డు సభ్యులు,నాయకులు,యూత్ సభ్యులు పలువురు శనివారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు దేశ రాజకీయాల్లోనే సరికొత్త అధ్యాయమన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. కేసీఆర్ ను తెలంగాణకే పరిమితం చేయాలనే కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు పోరాడుతారని అన్నారు. మనిషికి ఆక్సిజన్ ఎంత అవసరమో ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవస్థకు కేసీఆర్ అంతే అవసరమని మంత్రి పునరుద్ఘాటించారు. అన్ని రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని స్వాగతిస్తూ, బీఆర్ఎస్ ను అక్కున చేర్చుకుంటున్నారన్నారు.

తెలంగాణలో విజయవంతంగా అమలవుతున్న పథకాల గురించి దేశవ్యాప్తంగా చర్చించుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశాన్ని అదోగతి పాలు చేస్తుందని,తెలంగాణ మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. తెలంగాణలో రైతులకు కల్లాలు వద్దనడం బీజేపీ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు వీరే..

వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన బీజేపీ వార్డు సభ్యులు ఆది మహిపాల్, ఉప్పరి మోహన్ , పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ సుంకరి సాయిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీకాంత్, మైనారిటీ విభాగం నుంచి షేక్ కరీం , కానురి వినోద్, తుప్ప రాజశేఖర్, మున్నూరు కాపు సంఘం సభ్యులు కొల్లే సంఘం సభ్యులు తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. మోర్తాడ్ మండలం నుంచి బీఎస్పీ పార్టీకి చెందిన శివ, ధరం,రాజశేఖర్, ప్రవీణ్,నిఖిల్,సంజయ్, సాయితేజ తదితరులు పార్టీలో చేరారు.

# రూ.33 కోట్ల ఏయూఎంను అధిగమించిన ఎన్‌బీఎఫ్‌సీ శ్రీరామ్ ఫైనాన్స్




హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );;?ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కలిపి కంపెనీ ఏయూఎం రూ.33,000 కోట్లను చేరుకున్నట్లుగా భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ ఎన్‌హెచ్‌బిఎఫ్‌హెచ్‌సి అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ ఫైనాన్స్) నేడిక్కడ ప్రకటించింది. ఆర్థిక వృద్ధి, గ్రామీణ మార్కెట్ల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల నేపథ్యంలో ఈ వృద్ధి చోటు చేసుకుంది. ఇది వాణిజ్య వాహనాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ద్విచక్ర వాహనాల ఫైనాన్సింగ్ కోసం డిమాండ్‌ను పెంచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో శ్రీరామ్ ఫైనాన్స్ తన 498 శాఖలు, 10,000 మంది ఉద్యోగుల ద్వారా 13,50,000 మంది కస్టమర్ల విభిన్న ఆర్థిక అవసరాలను తీరుస్తోంది. కంపెనీ ఈ రెండు రాష్ట్రాలలో 46,000 కంటే ఎక్కువ డిపాజిటర్లతో మొత్తం రూ.2930 కోట్ల దాకా భారీ స్థాయిలో ఫిక్స్‌డ్ డిపాజిట్ ఫ్రాంచైజీని కలిగి ఉంది. స్వయం ఉపాధి, ఎం ఎస్ఎంఈ ఆర్థిక వ్యవస్థను నడిపించడంపై కంపెనీ వృద్ధి వ్యూహం దృష్టి సారించింది. వాణిజ్య వాహనాల్లో అతిపెద్ద ఫైనాన్షియర్ అయిన శ్రీరామ్ ట్రాన్స్ పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ, అతి పెద్ద ద్విచక్ర వాహన ఫైనాన్సర్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ రుణాల అగ్రగామి అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ ఇటీవల శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ ఫైనాన్స్) గా విలీనం చేయబడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్ రూ. 37,500 కోట్ల పటిష్ఠ నికర విలువ, రూ. 1,71,000 కోట్ల నిర్వహణ కింది ఆస్తులతో వైవిధ్యభరిత సంస్థగా భారతదేశం అంతటా (సెప్టెంబర్-22 నాటికి) 67 లక్షల మంది కస్టమర్‌లకు తన సేవలను అందిస్తోంది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణల కోసం గ్రోత్ స్ట్రాటజీ: ఈ ప్రాంతంలో కంపెనీకి సంబంధించిన టాప్ 5 ఉత్పత్తులు వాణిజ్య వాహనాలు, ఎంఎస్ఎంఈలు, ద్విచక్ర వాహనాలు, గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్‌లకు ఫైనాన్సింగ్ గా ఉన్నాయి. బ్యాంకుల నుంచి సేవలు పొందలేకపోయిన వారికి, తక్కువ సేవలను పొందే వారికి ఆర్థిక సేవలను ఈ సంస్థ అందిస్తోంది మరియు ఈ విభాగావు కస్టమర్లలో తన పరిధిని విస్తరిస్తోంది.స్వయం ఉపాధి పొందే విభాగంలో ప్రత్యేకించి అధికారిక ఆదాయ రుజువులు లేని వారు, తమ చిన్న వ్యాపారా లను విస్తరించేందుకు అవసరమైన మూలధనం లేని వారి మధ్య చొచ్చుకుపోవడాన్ని పెంచడంపై దృష్టి కేంద్రీక రించబడుతుంది. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 498 శాఖలు ఉండగా, 268 శాఖలలో వాణిజ్య వాహన రుణాలు అందించబడుతున్నాయి. ద్విచక్రవాహన, ఎంఎస్ఎంఈ, బంగారంపై రుణాలు, వ్యక్తిగత రుణాలు 230 శాఖలలో అందించబడుతున్నాయి. 2023 మార్చి నాటికి, కొత్తగా 170 బ్రాంచీల్లో వాణిజ్య వాహ నాల రుణాలు అందించడం ద్వారా వీటి సంఖ్యను 438కి, కొత్తగా 80 బ్రాంచీల్లో ద్విచక్ర వాహన రుణాలు అం దించడం ద్వారీ ఈ బ్రాంచీల సంఖ్యను 310కి, అదే విధంగా కొత్తగా 260 శాఖల్లో బంగారంపై రుణాలను అం దించడం ద్వారా ఇలా అందించే బ్రాంచీల సంఖ్యను 490కి, కొత్తగా 208 శాఖల్లో ఎంఎస్ఎంఈ రుణాలు అం దించడం ద్వారా వాటి సంఖ్యను 438కి, కొత్తగా 60 శాఖల్లో వ్యక్తిగత రుణాలను అందించడం ద్వారా వీటి ఇ లా అందించే వాటి సంఖ్యను 438కి పెంచుకునే యోచనలో కంపెనీ ఉంది. 2023 చివరి నాటికి అన్ని బ్రాంచ్ లలో అన్ని ఉత్పత్తులను విడుదల చేయాలనేది ప్రణాళిక. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫైనాన్స్ ఎండీ, సీఈఓ శ్రీ వై ఎస్ చక్రవర్తి మాట్లాడుతూ, “శ్రీరామ్ ఫైనాన్స్ సాధారణ వ్యక్తికి రుణదాత. రెండు రాష్ట్రాలలో స్వయం ఉపాధి, ఎంఎస్ఎంఈ విభాగంపై దృష్టి పెట్టడమే మా వ్యూహం. ఎంఎస్ఎంఈలు అధిక వ్యయంతో కూడిన క్రెడిట్ తో బాధపడుతుంటాయి, వాటికి తరచుగా మూలధనానికి సకాలంలో యాక్సెస్ ఉండదు. క్రెడిట్ అవసరాలపై తగినంత డేటా లేకపోవడంతో మూలధనం కొరత మరింత అధికమవుతూ ఉంటుంది. మేం ఈ విభాగాన్ని, దాని క్రెడిట్ అవసరాలను అర్థం చేసుకోవడంలో ప్రత్యేకత కలిగి ఉన్నాం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ జాయింట్ ఎండీ, శ్రీ కె శ్రీనివాస్ మాట్లాడుతూ, “శ్రీరామ్ ట్రాన్స్ పోర్ట్ & శ్రీ రామ్ సిటీ అనే 2 కంపెనీలు కలిసి శ్రీరామ్ ఫైనాన్స్ ని ఏర్పరిచాయి. మేం మా బలాన్ని ఒకేచోట చేర్చుకు న్నాం. వచ్చే ఒక సంవత్సరంలో ఒకరి సామర్థ్యాన్ని మరొకరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. శ్రీరామ్ ఫైనాన్స్ టాప్ 5 అత్యంత ముఖ్యమైన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. ఇక్కడ వృద్ధిని కొనసాగించడాన్ని కంపెనీ కొనసాగిస్తుంది. మేం ఎంఎస్ఎంఈ రుణ విభాగంపై దృష్టి పెడతా, ఇది ఆకట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, వృద్ధికి సంబంధించి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటుంది, దాన్ని మేం భర్తీ చేయాలనుకుంటున్నాం” అని అన్నారు.

# టీడీపీ బీజేపీ పొత్తు సెట్ అయిపోయినట్లేనా ?

హైదరాబాద్ డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); రాజకీయాల్లో శాశ్వత శత్రువులు మిత్రులు ఉండరు. సమయానుకూలంగా చేతులు కలపడమే. దాన్ని బట్టి ప్లస్ మైనస్ లను చూసుకోవాల్సి ఉంటుంది. ఇక చూస్తే 2014 ఎన్నికల వేళకు తెలుగుదేశం పార్టీ బీజేపీల మధ్య పొత్తు కుదిరింది. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం ఏపీలో గెలిచింది. అయితే ఆనాడు తెలంగాణాలో బీజేపీ టీడీపీ పొత్తు వల్ల బీజేపీకి అయిదు సీట్లు లభించాయి. ఇక 2018 నాటికి పొత్తులు పెటాకులు అయ్యాయి.ఏపీలో మోడీ షాల మీద పెద్ద యుద్ధమే చంద్రబాబు చేశారు. అయితే 2019లో ఓటమి తరువాత మొత్తం సీన్ మారిపోయింది. చంద్రబాబు మళ్ళీ కమలం కోసం పొద్దుతిరుగుడు పువ్వులా తిరుగుతూనే ఉన్నారు. ఇక తెలంగాణాలో కూడా పరిణామాలు చకచకా మారిపోయాయి. ప్రతీ ఉప ఎన్నికలోనూ టీయారెస్ బీజేపీ టార్గెట్ చేస్తూ వచ్చింది.

దాంతో టీయారెస్ కాస్తా బీయారెస్ గా మారి బీజేపీ మీద యుద్ధం ప్రకటించింది.ఇవన్నీ ఇల్లా ఉంటే మరో వైపు బీజేపీ బీయారెస్ ని ఓడించడానికి అన్ని రకాలైన అస్త్రాలను రెడీ చేసుకుంటోంది. అందులో భాగంగా తెలుగుదేశం పార్టీకి అత్యంత సన్నిహితుడైన మీడియా మొఘల్ ని అమిత్ షా కలిశారు. ఆయనతో చర్చలు జరిపారు. ఆ మీడియా మొఘల్ తెలుగుదేశం మేలు కోరుకున్న వారు కావడంతో బీజేపీ టీడీపీల పొత్తునకు అక్కడ బీజం పడింది అని అంటున్నారు.అదే విధంగా జూనియర్ ఎన్టీయార్ ని అమిత్ షా స్వయంగా పిలిపించుకుని హైదరాబాద్ లోని తాను బస చేసిన హ్పాటల్ లో డిన్నర్ చేశారు. ఎన్టీయార్ కూడా టీడీపీకి చెందినవారే. ఇలా ముందు నుంచి ప్లాన్ ప్రకారమే టీడీపీ బీజేపీల మధ్య పొత్తుకు రూట్ పడింది అని అంటున్నారు. ఇక ఇపుడు మరో అడుగు ముందుకు పడింది.అందుకే చంద్రబాబు ఖమ్మం జిల్లా టూర్ పెట్టుకుని మరీ భారీ బహిరంగ సభను నిర్వహించారు.అని అంటున్నారు. ఈ పొత్తులు ఇలా ముందుకు రావడానికి మరో కారణం ఉంది అంటున్నరు. టీయారెస్ అలాగే ఉండిపోతే తెలుగుదేశాన్ని ఏపీ మూలాలు ఉన్న పార్టీ అని విమర్శించగలదు పైగా తెలంగాణావాదాన్ని మళ్ళీ వినిపించి 2018 నాటి గెలుపుని రిపీట్ చేసుకోగలదు. అయితే టీయారెస్ బీయారెస్ గా మారింది. జాతీయ పార్టీ అని చెప్పుకుంటోంది.ఏపీలో కూడా పోటీ చేయడానికి చూస్తోంది. దాంతో చంద్రబాబు తెలంగాణాలో ప్రవేశించి హడావుడి చేసినా ఏమీ చేయలేని పరిస్థితి. మరో వైపు చూస్తే బీజేపీకి కూడా టీడీపీతో పొత్తు అంటే 2018 నాటి కాంగ్రెస్ అనుభవాలు గుర్తుకు వస్తాయి. అందుకే ఇన్నాళ్ళూ ఆగింది. ఇపుడు బీయరెస్ గా టీయారెస్ మారడంతో బీజేపీకి కూడా టీడీపీతో పొత్తుకు ఏ అభ్యంతరం లేకుండా పోతోంది.అందుకే చంద్రబాబు తెలంగాణలో పెద్ద ఎత్తున తిరుగుతూ చెడుగుడు ఆడిస్తున్నారు. అంతే కాదు మళ్లీ హైదరాబాద్ అభివృద్ధి అంటూ మాట్లాడుతున్నారు. ఉత్తర తెలంగాణా జిల్లాలలో కూడా వరసబెట్టి సభలను నిర్వహించి తెలుగుదేశాన్ని బలోపేతం చేయడానికి బాబు చూస్తున్నారు. తెర వెనక బీజేపీ టీడీపీ పొత్తు ఖరారు అయిపోయింది అని అంటున్నారు. సరైన సమయం చూసి రెండు పార్టీలు పొత్తు మీద ప్రకటన చేస్తాయని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణాలో ఉన్న ఆ పొత్తు ఏపీకి కూడా పాకడం ఖాయం కాబట్టి వైసీపీ ఇపుడు టోన్ పెంచి మరీ చంద్రబాబు మీద విమర్శలు చేస్తోంది అని అంటున్నారు. మరో వైపు బీయారెస్ నేతలు కూడా అవే ఆరోపణలు చేస్తున్నారు. బీజేపీతో పొత్తు కోసమే చంద్రబాబు ఈ ఎత్తులు వేస్తున్నారు అని బీయారెస్ నేతలు అంటే ఈ పార్టీ కాక పోతే ఆ పార్టీ ఈ రాష్ట్రం కాకపోతే మరో రాష్ట్రం అంటూ జగన్ కూడా విమర్శలు గుప్పించారు. దీని బట్టి చూస్తే రెండు పార్టీలు చంద్రబాబుని టార్గెట్ చేయడం వెనక పొత్తుల కథ ఉందని అంటున్నారు. మొత్తానికి బీజేపీ టీడీపీ లోపాయికారి పొత్తు బయటపడిన నాడు రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు నమోదు అవుతాయని అంటున్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపి ర్యాలీ-ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.



మహబూబాబాద్, డిసెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు భానోతు శ్రీకాంత్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు అసమర్ధ పాలన వల్ల రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయిందని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 2200 రూపాయల స్కాలర్షిప్ లను వెంటనే మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించాలని,గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై ప్రభుత్వం విచారణ జరిపించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.ప్రభుత్వ కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్దులకు మద్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జూనియర్,డిగ్రీ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3016/ చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతీ విద్యార్థిని ఫీజు రీయింబర్స్మెస్కాలర్షిప్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల త్యాగాల పునాదులపై ముఖ్యమంత్రి పీఠం ఎక్కి విద్యార్థులను,విద్యార్థి ఉద్యమాలను ఉక్క పాదంతో అణిచివేయడం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగదారి సిద్ధు,శ్రీకాంత్,సాయి యాదవ్,శివ, మహేందర్, మహేష్,రవి,సాయి,సంతోష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే కాదు అమెరికాలోనూ రాజకీయం చేస్తా: చంద్రబాబు

అమరావతి డిసెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రాజకీయాల్లో చంద్రబాబు చాణక్యం గురించి తెలియని వారుండరు. రాజకీయ వ్యూహ ప్రతివ్యూహాల్లో ఆరితేరిన ఆయనకు రాజకీయాలు నరనరాలన జీర్ణించుకుపోయాయి. టెక్నాలీజీలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోవడంలో ఒక సీఎంగా కాకుండా ఒక సీఈఓలాగా వ్యవహరించి పాలనాదక్షుడిగా పేరుగడించిన చంద్రబాబు రాజకీయాల్లో విలక్షణ వ్యక్తి. ఆయన తాజాగా తాను అవసరమైతే అమెరికాలోనూ రాజకీయాలు చేస్తానని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వైరల్గా మారాయి.

ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏపీలో రాజకీయ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. టీడీపీ వైసీపీ జనసేన పార్టీల అధినేతల మధ్య మాటల యుద్ధం ఖండాంతరాలను దాటిపోతోంది. కడప జిల్లా కమలాపురంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మాట్లాడుతూ అటు చంద్రబాబు ఇటు పవన్ కల్యాణ్పైన ఒక రేంజ్లో విరమ్శలతో విరుచుకుపడ్డారు. చంద్రబాబులాగా నేను అవసరాన్ని బట్టి రాష్ట్రాలను మార్చను దత్తపుత్రుడిలాగా ఆ భార్య కాదంటే మరో భార్య అంటూ మార్చనని జగన్ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ధుమారం సృష్టించాయి.జగన్ వ్యాఖ్యలకు టీడీపీ అధినేత చంద్రబాబు అంతే స్థాయిలో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. విజయనగరంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జగన్పై ఎదురు దాడి చేశారు. తెలుగు వాళ్లు ఎక్కడుంటే అక్కడ రాజకీయం చేస్తానని తనను ఎవరు ఆపుతారో చూస్తానని జగన్కు సవాల్ విసిరారు. తెలంగాణలో తనకు రాజకీయం కొత్త కాదని తాను ఎక్కడున్నా అభిమానించే తెలుగువారు ఉన్నారన్నారు. నేను ఏపీ తెలంగాణ రాష్ట్రాల్లో రాజకీయాలు చేస్తుంటే కొందరు వణికిపోతున్నారని సీఎం జగన్పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.తెలుగువారు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా అతి తెలంగాణ అయినా అమెరికా అయినా ఎక్కడైనా సరే తెలుగువారి కోసం రాజకీయంగా అండగా ఉంటాను. తెలుగు వారి కోసమే పుట్టిన పార్టీ తెలుగుదేశం. దీనిపైన కొందరు రాజకీయాలు చేస్తున్నారు అయినా నన్నెవరూ అపలేరు అని ఆయన ఘాటుగా స్పందించారు.జగన్ విమర్శలకు చంద్రబాబు ఇచ్చిన కౌంటర్ వైరల్గా మారింది. మరి జగన్ చేసిన విమర్శలకు జనసేనాని ఏ విధంగా స్పందిస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

# భారత్ జోడో యాత్రలో కమల్ హాసన్.. రాహుల్ గాంధీతో కలిసిన నడిచిన నటుడు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు విశ్వ నటుడు కమల్ హాసన్. నటన నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆయన శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీతో కలిసి కొంత దూరం నడిచారు. ‘భారత్ జోడో యాత్ర’కు ఈ మేరకు తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఇప్పటికే పలువురు నటులు, ప్రముఖులు రాహుల్ గాంధీ యాత్రలో పాల్గొన్నారు. కన్యాకుమారి నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఇప్పటికే 3,000 కిలోమీటర్ల దూరం కవర్ అయ్యింది. మరో 12 రాష్ట్రాల మీదుగా ఈ యాత్ర సాగి జనవరి చివర్లో జమ్మూకశ్మీర్‌లో ముగియనున్నది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కూడా శనివారం రెండోసారి ‘భారత్ జోడో యాత్ర’లో పాల్గొన్నారు.

ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ, అల్లుడు రాబర్ట్ వాద్రా, మనవళ్లు, మనవరాళ్లు, పలువురు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు కూడా రాహుల్‌తో కలిసి నడిచారు. అయితే సోనియా గాంధీ కుటుంబం అంతా ఈ యాత్రలో పాల్గొనడం ఇదే తొలిసారి. అక్టోబర్‌లో కర్ణాటకలోకి ప్రవేశించిన ఈ యాత్రలో సోనియా గాంధీ తొలిసారి పాల్గొన్నారు.

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై ప్రమాణానికి కేంద్ర మంత్రి సిద్ధమా ? : చీఫ్ విప్ సవాల్



వరంగల్, డిసెంబర్ 24: కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయించ లేదని అసత్య ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భద్రకాళి అమ్మవారి సాక్షిగా ప్రమాణానికి రావాలని చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సవాల్ విసిరారు. శనివారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీఫ్ విప్‌తో పాటు పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, మాజీ పార్లమెంటు సభ్యుడు సీతారాం నాయక్ మాట్లాడారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై అత్యంత దుర్మార్గంగా, అహంకార పూరితంగా కేంద్ర మంత్రి రాజ్యసభలో సమాధానమివ్వడం విచారకరమని అన్నారు.

విభజన హామీలపై కేంద్ర బీజేపీ కేవలం వద్దు,రద్దు విధానాన్ని మాత్రమే ఎంచుకుందని విమర్శించారు. రాష్ట్రంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధ్యం కాదన్న బీజేపీకి తెలంగాణలో స్థానం లేదని పేర్కొన్నారు. కోచ్ ఫ్యాక్టరీపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న కలలను బీజేపీ కల్లలు చేసిందని ఆరోపించారు. కోచ్ పరిశ్రమల అవసరం దేశంలో ఇక లేదని అస్సాం రాష్ట్రంలోని కోక్రాజహార్ ప్రాంతానికి ఎలా కేటాయిస్తారని వారు ప్రశ్నించారు. అన్నీ పరిశ్రమలను గుజరాత్ కు తరలించుకుపోతున్న బీజేపీ ని తెలంగాణ నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా పనికిరాడని తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నిలదీసే దమ్ము,ధైర్యం అతడికి లేవని దుయ్యబట్టారు. ‘ బయ్యారం ఫ్యాక్టరీ వీలు కాదన్నారు . ఇపుడు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కుదరదు అంటున్నారని’ మండిపడ్డారు. తెలంగాణ హక్కులను సాధించుకోవడానికి కేంద్రంలో ఎంతకైనా తెగించి పోరాడుతామని వారు స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా పొందుపరిచిన రాష్ట్ర పునర్విభజన హామీలను అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరించి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించి కేంద్రానికి అప్పగించినప్పటికీ ఇప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత బాధాకరమైన అంశమని పేర్కొన్నారు.

# పోలింగ్ తీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ-రాహుల్ హెగ్డే



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24:: (నేటినిజం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా ఉన్న 202 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని 252 పోలింగ్ బూత్ లలో శనివారం జరుగుతున్న సెస్ ఎన్నికల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య, గీత నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతున్న తీరును ఎస్పీ పర్యవేక్షిండంతో పాటు పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ బందోబస్తును పరిశీలించి పోలీంగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తగు సూచనలు చేశారు.

ఎస్పీ వెంట డిఎస్పీ విస్వప్రసాద్,సి.ఐ అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు..

# సెస్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ గవర్నర్ తనయుడు వికాస్



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24:: (నేటినిజం ప్రతినిధి): సెస్ జరుగుతున్న ఎన్నికల్లో శనివారంరాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు ప్రముఖ రేడియాలజిస్ట్, ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఎన్ఎంఐఎంఎస్-సెట్, ఎన్‌పీఏటీ, ఎల్ఐటీ ప్రవేశ పరీక్షల కోసం రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, డిసెంబర్ 24:నర్సీమోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంజ్ స్టడీస్ (ఎన్ఎంఐఎంఎస్) ఇంజనీరింగ్, ఫార్మసీ, కామర్స్, ఎకనామిక్స్, లిబరల్ ఆర్ట్స్, బ్రాండింగ్‌లలో తన అంశాల జాబితాలకు ప్రవేశాలను ప్రకటించింది. అడ్వర్‌టైజింగ్, ఇంటర్నేషన్ స్టడీస్, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, ఫ్యామిలీ బిజినెస్, లా వారి ప్రవేశ పరీక్షల ద్వారా ఎన్ఎంఐఎంఎస్-సెట్ ఎన్‌పీఏటీ, ఎల్ఏటీ రిజిస్ట్రేషన్లు 2022 డిసెంబర్ 1 నుండి ప్రారంభమయ్యాయి. ఎన్ఎంఐఎంఎస్-సెట్ అనేది ఇంజనీరింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఫార్మా మేనేజ్‌మెంట్ రంగంలో విజయవంతమైన వృత్తిని ఆశించే అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రవేశ సాధనం.

# ఓటు హక్కును వినియోగించుకున్న ఏనుగు మనోహర్ రెడ్డి




రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24:: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శనివారం రోజున సెస్ ఎన్నికల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి తన సగ్రామమైన వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రమేష్ బాబు బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు వేయాలని ఈ సందర్భంగా కోరారు.

# క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు: పరికపల్లి



ఖమ్మం, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి): క్రైస్తవ సోదరులకు ముఖ్యమైన పండగ క్రిస్మస్ సందర్భంగా కొనిజర్ల మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని పండగలను వైభవంగా నిర్వహిస్తున్నారని ప్రతి మతాన్ని సమానంగా చూస్తున్నారని, సర్వమత సౌభాతృత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి శాంతిని అందజేశాయని నేడు క్రిస్మస్ పండగని సోదరులంతా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పరికపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు.

# 2024 తర్వాత జగన్ కూడా హైదరాబాద్‌కే - జీవీఎల్




హైదరాబాద్, డిసెంబర్ 24:అధికారంలో లేకపోయే సరికి చంద్రబాబుకు హైదరాబాద్ గుర్తుకు వస్తుందని.. 2024 ఎన్నికల తరువాత జగన్ కూడా హైదరాబాద్ లో కూర్చుంటారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు జోస్యం చెప్పారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ? చంద్రబాబు, జగన్‌కు అధికారం కోసం ఏపీ కావాలి కానీ.. ప్రతిపక్షంలో ఉంటే మాత్రం హైదరాబాదే కావాలన్నారు. కాపులకు రిజర్వేషన్లు కేంద్రం ఇవ్వడం లేదని అబద్దాలు చెప్పారని, పార్లమెంటు సాక్షిగా కాపుల రిజర్వేషన్ కరెక్ట్ అని తేలిందన్నారు. కాపులకు బీజేపీ అండగా ఉందన్నారు.

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కేంద్రం కేటాయించిన పది శాతం కోటాలో ఐదు శాతం కాపులకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారని, అయితే ఇది చెల్లదని జగన్ ప్రభుత్వం తర్వాత రద్దు చేసిందన్నారు. పార్లమెంట్ ఇటీవల ఆ నిర్ణయం చెల్లుతుందని రిజర్వేషన్లు ఇవ్వవొచ్చని తెలిపిందన్నారు. దీన్నేగుర్తు చేసి.. జీవీఎల్ ఏపీ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అత్యంత దారుణంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐటీ నిపుణులు ఏపీకి చెందిన పది శాతం మందికిపైగా ఉన్నారని, కానీ ఏపీ నుంచి ఐటీ రంగ ఉత్పత్తులు, ఎగుమతులు వాటా జీరో అని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వానికి ఏమైనా బాధ్యత ఉందా అని నిలదీశారు. ఇక్కడ ఐటీని ఎందుకు ముందుకు తీసుకెళ్ల లేదని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేశామని చెప్పుకునే వాళ్లు ఏపీకి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

# వైభవంగా కేరళ మోడల్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24:: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్లో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పండుగను పురస్కరుంచుకొని మానస విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పాటలతో నిర్వహించిన మ్యూజిక్ ప్రోగ్రాం అందరిని అలరించాయి. చిన్ని చిన్ని క్రిస్మస్ వేషదారకులతో పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ వాతావరణాన్ని తలపించింది. క్రిస్మస్ ట్రీ చూపరులను ఆకట్టుకోగా చిన్నారులతో క్రిస్మస్ కేకు కట్ చేయించిన పాఠశాల యాజమాన్యం కేక్ తోపాటు స్వీట్లు పంపిణీ చేయించి క్రిస్మస్ ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరిస్పాండెంట్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగిన భారతావనిలో ఇతరుల పండుగలను గౌరవించే సంస్కృతి ఉందని అన్నారు. ప్రతిఏటా కేరళ మోడల్ స్కూల్లో అన్ని మతాల పండుగలను వైభవంగా జరుపుకోవడం మా సంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# మెదక్ పట్టణంలో మహిళ దారుణ హత్య

మెదక్, డిసెంబర్ 24: (నేటినిజం ప్రతినిధి):జిల్లాలోని శేట్పల్లి గ్రామంలో మహిళ దారుణ హత్యకు గురైంది. గుర్తు తెలియని దుండగులు ఆమె గొంతుకోసి మెడలో ఉన్న బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన వెంకటేశం, సుజాత దంపతులు పట్టణంలోని మార్కెట్లో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

శనివారం ఉదయం 10 గంటలకు భార్య సుజాత వంట వండి భోజనం తీసుకురావడానికి ఇంటికి వెళ్లింది. మధ్యాహ్నం వరకు ఆమె తిరిగి రాకపోవడంతో భర్త వెంకటేశం సెల్‌ఫోన్ చేసినా స్పందన రాలేదు. దీంతో అతడు ఇంటికి వెళ్లి చూడగా భార్య సుజాత (40) దారుణ హత్యకు గురైన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మెదక్ డీఎస్పీ సైదులు, పట్టణ సీఐ మధు, మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్ తదితరులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీం , డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించారు.

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఘటనా స్థలాన్ని సందర్శించి హత్య జరిగిన తీరును పరీక్షించారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆమె తెలిపారు.

# కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు




రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24:: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం కిడ్స్ కాన్వెంట్ విద్యాసంస్థలలో ప్రముఖ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ మోడల్ లను తయారుచేసి ప్రదర్శించారు. మరియు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర పై చేసిన నాటిక, నృత్యాలు, వివిధ గణిత ఆకృతులతో చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ద రక్షన్ వ సిఫియా మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల గణిత సమస్యలను పరిష్కరించడం నిరంతరం సాధన చేయాలని ,ప్రతీ విషయం పై సమగ్ర అవగాహన తెచ్చుకొని భవిష్యత్తులో గొప్ప గణిత ఆవిష్కరణలు చేసి మనదేశానికి గొప్పతనం నలుదిశలా ప్రసరింప చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డైరెక్షన్ వ సిఫియా గణిత ఉపాధ్యాయులకు , విద్యార్థులకు గణితదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నరాల దేవేందర్, డైరెక్టర్ పసివుల్లా ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, రైతులు లాభసాటి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. సాంప్రదాయ సాగు నుంచి రైతాంగం బయటకు రావాలని పిలుపునిచ్చారు. పెద్ద మందడి మండలం చిన్నమందడి గ్రామంలో నాలుగు ఎకరాలలో సీతాఫలం తోటను సాగు చేసిన రైతు శ్రీకాంత్ రెడ్డి సీతాఫలాలను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రికి అందజేశారు. ప్రత్యామ్నాయ పంటను సాగుచేసిన రైతును మంత్రి అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. నూనెగింజలు, పప్పుగింజలు, ఉద్యానపంటలతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందన్నారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగును ఎంపిక చేసుకోవాలని సూచించారు. నగరాలు, పట్టణాల సమీపంలోని రైతులు కూరగాయల సాగును ప్రణాళికా బద్ధంగా ఎంపిక చేసుకోవాలని చెప్పారు. ఉద్యానశాఖ ద్వారా సబ్సిడీపై నాణ్యమైన కూరగాయల నారు అందించడం జరుగుతున్నదని తెలిపారు. రైతులు వ్యవసాయ, ఉద్యాన అధికారుల సలహాలు, సూచనలు స్వీకరించాలి. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి అందుబాటులో ఉన్నారని మంత్రి తెలిపారు. మంత్రి నిరంజన్ రెడ్డి ప్రోత్సాహంతో ఇప్పటికే 200 మంది రైతులు కూరగాయల సాగు వైపు దృష్టి సారించారు.

# వినూత్నమైన రీతిలో నోటిలో కరిగిపోయే ఓరల్ స్ట్రిప్స్




హైదరాబాద్, డిసెంబర్ 24:వినూత్నమైన రీతిలో నోటిలో కరిగిపోయే ఓరల్ స్ట్రిప్స్‌ను మహిళల కోసం విడుదల చేసిన న్యూట్రిజోడ్రగ్ డెలివరీలో ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన మార్పులను తీసుకువస్తూ డిస్పాబల్ ఓరల్ థిన్ ఫిల్మ్ (ఓటీటీఎఫ్‌లు) ఇప్పుడు ఓవర్ ద కౌంటర్ పరిశ్రమలో విప్లవాత్మక ప్రత్యామ్నాయాలుగా మారాయి . ఈ వేగవంతమైన, ప్రభావవంతమైన పరిష్కారాలకు మరింత సామర్థ్యంను భారతీయ మహిళల వెల్‌నెస్ విభాగంలో తీసుకువస్తూ , భారతదేశపు మొట్టమొదటి మహిళల లక్ష్యిత పోషణ బ్రాండ్ న్యూట్రిజో మూడు విభిన్నమైన ఓరల్ స్ట్రిప్స్‌ను విడుదల చేసింది. వాంతులు మొదలు ఉదయం పూట చికాకు మరియు గర్భం దాల్చిన సమయంలో కనిపించే వికారం వరకూ విభిన్న సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. ఈ స్ట్రిప్స్‌లో యాంటీఎమిటిక్స్, జింజరోల్స్, మల్టీ విటమిన్స్, విటమిన్ సీ, ఈ, బీ కాంప్లెక్స్, జింక్, లెమన్ ఉంటాయి. ఈ స్ట్రిప్ సప్లిమెంట్ డైట్‌కు సహాయపడటంతో పాటుగా రోగ నిరోధక శక్తి పెంచి, జీర్ణశక్తికీ తోడ్పడుతుంది. ప్రెగ్నెన్సీకి సంబంధించి వీటిలో నాల్గవ తరపు ఫోలేట్ ఉంది. ఈ ఓరల్ స్ట్రిప్స్ విస్తృతశ్రేణి ఫ్లేవర్స్ అయిన క్రాన్‌బెర్రీ, ఆరెంజ్, జెస్టీ లెమన్ విత్ జింజర్‌లో లభిస్తాయి. ఇవి అత్యంత సహజసిద్ధమైనవి మరియు వినియోగించేందుకు అత్యంత సురక్షితమైనవి. ఈ ఉత్పత్తులను తీసుకువెళ్లడం అత్యంత సులభం మరియు నీరు వాడాల్సిన అవసరం లేదు. అదనంగా ఇవి నానో సాంకేతికతతో రావడం వల్ల 40 సెకన్లలోనే శరరంలో కలిసిపోతాయి.మల్టీవిటమిన్స్ తో కూడిన ఈ న్యూట్రియన్, వేగంగా కరిగిపోయే ఓరల్ స్ట్రిప్స్ మొక్కల ఆధారిత న్యూట్రాస్యూటికల్స్‌తో వస్తాయి. ఇవి గర్భవతులైన మహిళల పోషకాహార అవసరాలతో పాటుగా బహిష్టు సమయంలో అవసరమైన శక్తిని సైతం అందిస్తాయి. వికారం, ఉదయం పూట నీరసం, వాంతులు, గ్యాస్ట్రిక్ సమస్యలకు సైతం తగిన పరిష్కారాలను చూపుతాయి. “సప్లిమెంట్ పిల్స్ మరియు సిరప్స్‌కు ప్రత్యామ్నాయంగా విడుదల చేసిర ఓరల్ థిన్ ఫిల్మ్ అతి సులభంగా నోటిలో కరిగిపోవడంతో పాటుగా మింగడం కూడా సులభం. లాలాజల ంతో కలిసి కడుపులోకి చేరే ఔషధం వేగంగా రక్తంలో కలిసిపోతుంది. మహిళల వెల్‌నెస్ మార్కెట్‌లో మా నూతన ఉత్పత్తులను విడుదల చేయడం పట్ల సంతోషంగా ఉన్నాము” అని రిచా పెన్డకీ, ఫౌండర్?సీఈఓ, న్యూట్రిజో అన్నారు.

# రంగు పొడితో యేసుక్రీస్తు చిత్రం




రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24:: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాల లో పనిచేస్తున్న ఆర్ట్ టీచర్ ప్రముఖ కవి ,సూక్ష్మ కళాకారుడు,సైకత శిల్పి గాలిపెల్లి చోళేశ్వర్ చారి ముగ్గు రంగులతో యేసుక్రీస్తు మరియు సంట్రా చిత్రాలను వేసి శుభాకాక్షలు తెలిపారు,

చారి మాట్లాడుతూ మత సామరస్యం తో పండుగ అందరూ జరుపుకోవాలి అని, ఏ మతమైనా ఇతరులతో స్నేహ బావం తో, సేవ గుణం తో ఉండాలని తెలుపుతుంది అని అందుకే వేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా టి ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ కుమార స్వామి విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి.... !-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.



సంగారెడ్డి, డిసెంబర్ 24 (నేటి నిజం ప్రతినిధి) మంత్రి హరీష్ రావు ఈ నెల 27 న జిల్లాలో పర్యటించనున్నందున,మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ నెల 27 న రాష్ట్ర ఆర్థిక, వైద్య,ఆరోగ్య శాఖల మంత్రి హరీష్ రావు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో పర్య టించనున్న నేపథ్యంలో

శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లతో కలిసి కలెక్టర్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు,ఆయా శాఖల అధికారులతో మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో లబ్ధిదారులకు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి, సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన ప్రారంభానికి,హోతి (కె) శివారులో షాది ఖానా, మినీ హజ్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, పి ఆర్, ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తుల పనులు, ఇతర అభివృద్ధి పనుల ప్రారంబాలకు ఆయా అధికారులు అవసరమైన అన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆయా పనులకు సంబంధించి ఏవేని చిన్న చిన్న పనులు మిగిలి ఉంటే రేపటి లోగా పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు.

ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్,పబ్లిక్ హెల్త్,టిఎస్ఎంఐడిసి, తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దార్, హౌసింగ్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు.....!

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ .

సంగారెడ్డి, డిసెంబర్ 24 (నేటి నిజం ప్రతినిధి)క్రిస్మస్ పండగని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

“ఏసుక్రీస్తు” ప్రంపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు,గొప్ప శాంతి దూత అని పేర్కొన్నారు.

శత్రువులను మిత్రులుగా మార్చి వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.

జిల్లాలోని క్రిస్టియన్ సోదర,సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.